స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర ద్వారా

గ్రామాల సమగ్ర పారిశుధ్యం

స్వచ్ఛత కేవలం అధికారుల బాధ్యత మాత్రమే కాదు

మిగతా 3

మనసులో మాట

KANCHARLA నిజమే మా ఇజం.. అదే మా జర్నలిజం.. సంచలన తెలుగు దిన పత్రిక

రాయలసీమ

కర్నూలు | అనంతపురం | చిత్తూరు | కడప

ఆదివారం 17 మే 2026 పేజీలు : 8

ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గిద్దాం, పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యత వహించాలి

- జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్

ఏర్పేడు మే 16 (మనసులో మాట) : పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్లాస్టిక్ వినియోగాన్ని గణనీయంగా తగ్గించేందుకు ప్రతి పౌరుడు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్ తెలిపారు. శనివారం ఉదయం ఏర్పేడు బస్టాండు కూడలిలో మండలంలో నిర్వహించిన స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొని ప్రతిజ్ఞ చేసి ప్రజలకు, స్థానిక అధికారులకు పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్లాస్టిక్ కవర్లు, ప్లాస్టిక్ సంచులు, ఒకసారి వినియోగించి పారేసే ప్లాస్టిక్ వస్తువులు, ప్లాస్టిక్ వాటర్ బాటిళ్ల వినియోగం పర్యావరణానికి తీవ్ర హానికరమని తెలిపారు. ప్లాస్టిక్ వ్యర్థాల కారణంగా భూమి, నీరు, గాలి కాలుష్యం పెరిగి ప్రజల ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం చూపుతోందన్నారు. పర్యావరణ హిత జీవనశైలిని అలవాటు చేసుకోవాలని సూచిస్తూ గుడ్డ సంచులు, జూట్ బ్యాగులు, పునర్వినియోగ వస్తువులను వినియోగంలోకి తీసుకురావాలని ప్రజలకు సూచించారు. ఇంటి వద్ద నుంచే చెత్త వేర్వేరుగా వర్గీకరించి ప్లాస్టిక్ వ్యర్థాలను ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన చెత్త బుట్టల్లో వేయాలని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ తిరుపతి కార్యక్రమాన్ని విస్తృత స్థాయిలో నిర్వహిస్తూ ప్రజల్లో పరిశుభ్రత, ప్లాస్టిక్ నిర్మూలనపై అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. ప్లాస్టిక్ రహిత సమాజ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, భవిష్యత్ తరాలకు పరిశుభ్రమైన పర్యావరణాన్ని అందించేందుకు అందరూ కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి ఆర్డీఓ భానుప్రకాష్ రెడ్డి, తహసీల్దార్, ఎంపిడిఓ, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామ సచివాలయ సిబ్బంది మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.

సివిల్ సర్వీస్ అవగాహన సదస్సులో పాల్గొన్న ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్

ఐఎఫ్ఎస్సి సాధించిన యువకులు సాయికి , సాయి గౌతమ్ కు

ఘన సన్మానం

ధర్మవరం మే 16 (మనసులో మాట) పట్టణంలోని ధర్మవరంలో స్థానిక ఎన్జీవో హోమ్ లో సివిల్ సర్వీస్ అవగాహన సదస్సులో ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇటీవల ఐఎఫ్ఎస్సి సాధించిన యువకులు సాయికి, సాయి గౌతమ్ కు ప్రత్యేకంగా ఘనంగా సన్మానించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ లక్ష్యము ఉంటే క్రమశిక్షణతో ముందుకు సాగితే అనుకున్న విజయం సాధిస్తారని తెలిపారు. అందుకే గ్రామీణ ప్రాంతాల నుంచి ఐఏఎస్ ఐ ఎఫ్ ఎస్ సాధించాలని లక్ష్యంతోనే ప్రత్యేక - మిగతా వార్త 2లో

గ్రామసేవక్ సేవలు మరువలేనివి

కలెక్టర్ డాక్టర్ శ్రీ ధర్ చెరుకూరి

శాసనసభ్యులు పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి

చెన్నూరు, మే ,16, స్వచ్ఛ సేవక్ లు (పారిశుద్ధ్య కార్మికులు) చేసే పని ఎంతో గౌరవమైన దని,వారు చేసే పనికి ప్రజలు సహకరించాలని, వారిని గౌరవిస్తూ గ్రామ సేవక్(గ్రీన్ అంబాసిడర్) విగ్రహం ను ఏర్పాటు చేయడం అభినందనీయని పంచాయతీ కార్యదర్శి రాజేష్ ను జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి అభినందించారు. బయనపల్లి లో చెత్త నుండి సంపద తయారీ కేంద్రం ను పూర్తి పచ్చదనంతో ఆహ్లాద కర వాతావరణం లో నిర్వహిస్తున్న గ్రామ సేవక్ హనుమంత్ ను జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి ప్రత్యేకంగా అభినందించారు. బయనపల్లి లో చెత్త నుండి సంపద తయారీ కేంద్రంలో పని చేస్తున్న స్వచ్ఛ సేవక్ లకు ప్రోత్సాహకంగా కమలాపురం శాసనసభ్యులు పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి రూ.10 వేలు నగదు ప్రోత్సాహకంగా అందజేస్తున్నట్లు ప్రకటించారు.

మినీ మహానాడుకి ఎమ్మెల్యే అమర్నాథరెడ్డి

పలమనేరు మే 16 (మనసులో మాట): కువైట్ లో జరిగే నందమూరి తారక రామారావు 104వ జయంతి లో భాగంగా మినీ మహానాడు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన పలమనేరు నియోజకవర్గ శాసనసభ్యులు ఎన్. అమర్నాథరెడ్డికీ ఘన స్వాగతం తెలియజేసిన కువైట్ తెలుగుదేశం పార్టీ నాయకులు ఎమ్మెల్యే అమర్నాథరెడ్డికి పూల బుకే అందించి స్వాగతం తెలియజేశారు. అనంతరం వారితో కొద్దిసేపు పార్టీ కార్యకలాపాలపై ఆయన చర్చించారు.

ఇరిగేషన్ శాఖను భ్రష్టుపట్టించిన ఘనత కాకాణిదే

- ఏఎంసీ చైర్మన్ గాలి రామకృష్ణారెడ్డి - పనులు చేయకుండానే ప్యాకేజీల పేరుతో నిధుల స్వాహా
- అవినీతి మకిలిని అందరికీ అంటించడానికే అడ్డగోలు విమర్శలు
- అక్రమాలు నిరూపిస్తే ఏ చర్యలకైనా మేం సిద్ధం

వెంకటాచలం (మనసులో మాట) మే 16: ఇరిగేసిన శాఖను బ్రష్టు పట్టించిన ఘనత కాకాణి గోవర్ధన్ రెడ్డి దేనని ఏఎంసీ చైర్మన్ గాలి రామకృష్ణారెడ్డి పేర్కొన్నారు.నెల్లూరు వేదాయపాళెంలోని సోమిరెడ్డి కార్యాలయంలో మీడియాతో ఆయన మాట్లాడుతూవైసీపీ పాలనలో నెల్లూరు జిల్లాలో ఇరిగేషన్ రంగాన్ని అస్తవ్యస్తం చేశారన్నారు .ప్రత్యేకంగా సర్వేపల్లిలో పనులు చేయకుండానే బిల్లులు చేసుకుని వందల కోట్లు దోచేశారన్నారు.కాకాణి అండ్ బ్యాచ్ దోపిడీతో ఇరిగేషన్ వనరులన్నీ నామరూపాలు కోల్పోయాయనీ అన్నారు. - మిగతా వార్త 2లో

స్వర్ణాంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర

- ఈ మాసం సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధం థీమ్ గా స్వర్ణాంధ్ర- స్వచ్ఛ ఆంధ్ర
- బయనపల్లి గ్రామ పంచాయతీ లో స్వర్ణాంధ్ర- స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి,
- కమలాపురం శాసన సభ్యులు పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి.

చెన్నూరు, మే 16, రాష్ట్ర ప్రభుత్వం స్వర్ణాంధ్ర కార్పొరేషన్ ద్వారా ప్రతినెలా మూడవ శనివారం అత్యంత ప్రాధాన్యత తో నిర్వహిస్తున్న స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్య క్రమములో భాగంగా చెన్నూరు మండలం బయనపల్లి గ్రామ పంచాయతీ లో చెత్త నుండి సంపద తయారీ కేంద్రంలో శనివారం స్వర్ణాంధ్ర- స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి, కమలాపురం శాసన సభ్యులు పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి. పారిశుధ్య కార్మికుల విగ్రహ ఆవిష్కరణ చేసిన జిల్లా కలెక్టర్,శాసన సభ్యులు.

బయనపల్లి లో చెత్త నుండి సంపద తయారీ కేంద్రంలో పరిశీలించి స్వచ్ఛ సేవకులు ప్రతిరోజు గ్రామాలలో చెత్త సేకరించే విధానం,దాని నుండి వర్మికం పోస్ట్ తయారీ విధానం సంబంధిత విషయాలను అడిగి తెలుసుకున్నారు జిల్లా కలెక్టర్.

ప్లాస్టిక్ రహిత గ్రామం లో భాగంగా స్వచ్ఛ రథం ద్వారా సేకరించే వస్తువులకు బదులు గా నిత్యావసర వస్తువులు అందజేయడంలో భాగంగా స్వర్ణ రథం ను జిల్లా కలెక్టర్,శాసన సభ్యులు పరిశీలించారు.

చెత్త నుండి సంపద ను ఎలా తయారు చేస్తున్న విధానం ను పంచాయతీ కార్యదర్శి వివరించారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న జెడ్పీ సి ఈ ఓ సుబ్రమణ్యం,డి పీ ఓ వెంకట సుబ్బయ్య,ఆర్ డి ఓ చిన్నయ్య,జి ఎస్ డబ్లియుఎస్. డి డి ఓ మైథిలీ ఎంపిడిఓ, కిరణ్ మోహన్ రావు.డిప్యూటీ ఎంపీడీవోలు రామచంద్ర రెడ్డి. రామ్మోహన్ రెడ్డి.

తాసిల్దార్ విజయ కుమారి. ఎంఈఓ గంగిరెడ్డి. వ్యవసాయ అధికారి. శ్రీదేవి. ఐసిడిఎస్ సూపర్వైజర్. నాగరత్న. మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కల్లూరు విజయభాస్కర్ రెడ్డి. కేసీ కెనాల్ డ్రప్రబూటరీ కమిటీ చైర్మన్. తాడిగొట్ల వెంకటసుబ్బారెడ్డి. మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్. ఇంగిరెడ్డి శివారెడ్డి సంబంధిత అధికారులు,ప్రజా ప్రతినిధులు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

ఐఎఫ్ఎస్సి సాధించిన యువకులు సాయికి , సాయి గౌతమ్ కు

ఘన సన్మానం

- మొదటి పేజీ తరువాయి

శిక్షణను సంస్కృతి సేవా సమితి ద్వారా ఇస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమానికి శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్ కూడా పాల్గొన్నారు. తదుపరి మంత్రి, కలెక్టర్ మాట్లాడుతూ యువత భవిష్యత్తు కోసం చేస్తున్న సేవలను వారు ప్రత్యేకంగా అభినందించారు. గ్రామీణ యువతలో కూడా సివిల్ సర్వీసులను సాధించగల సామర్థ్యం ఉందనే విశ్వాసాన్ని నింపే సంఘటన అని పేర్కొన్నారు. లక్ష్యం అనేది ఒక్కసారిగా చేరుకునే గమ్యం కాదని నిరంతర ప్రయాణమని వారు తెలిపారు. మంచి స్థాయికి ఎదగాలంటే క్రమశిక్షణ, దీక్ష ,స్పష్టమైన లక్ష్యము ఎంతో అవసరమని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐఏఎస్ అకాడమీ చైర్మన్ లక్ష్మయ్య, డాక్టర్ లక్ష్మయ్య, సంస్కృతి సేవా సమితి కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి, యువతి, యువకులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పదవ తరగతి ప్రతిభ ఘనపరిచినవిద్యార్థులతో మంత్రి సమావేశం

ధర్మవరం మే 16 (మనసులో మాట) ఇటీవల పదవ తరగతి పరీక్షా ఫలితాలలో ప్రభుత్వ పాఠశాలలో ప్రతిభావంతులైన విద్యార్థులతో ధర్మవరం ఎమ్మెల్యే ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ ఎన్డీఏ కార్యాలయంలో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు 550కు పైగా మార్కులు వచ్చిన విద్యార్థులతో మంత్రి ప్రత్యేక చిట్ చాట్ నిర్వహించారు. తదుపరి విద్యార్థులకు మంత్రి మెమెంటోలను అందజేశారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులే రేపటి ఐఏఎస్లు కావాలి అని, ఆర్థిక ఇబ్బందులు అద్దంకి కావొద్దు అని, ప్రతిభకు పూర్తి అండగా ఉంటామని వారు స్పష్టం చేశారు, ఐఏఎస్ ఐపీఎస్ లక్ష్యాలు ఉన్న విద్యార్థులకు ఉచిత శిక్షణ కూడా అందిస్తామని తెలిపారు. ఇప్పటికే సంస్కృతి సేవా సమితి ద్వారా ఉచిత కోచింగ్ వసతి కల్పిస్తున్నామన్న విషయాన్ని వారు గుర్తు చేశారు. విద్యార్థుల భవిష్యత్తుకు ఎన్డీఏ ప్రభుత్వం ఎల్లప్పుడు అండగా ఉంటుందని తెలిపారు. విద్యార్థులుగా మీరు తెచ్చిన మంచి మార్కులు మీ కష్టానికి మీ తల్లిదండ్రుల త్యాగానికి ఉపాధ్యాయుల నిబద్ధతకు నిదర్శనమని వారు తెలుపుతూ అభినందించారు. అంతేకాకుండా ఈ కృషికి ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులను ప్రత్యేకంగా వారు కృతజ్ఞతలను తెలియజేశారు. ప్రతి ఒక్కరి జీవితంలో ఒక లక్ష్యము ఉండాలని తెలిపారు. చిన్న వయసులోనే సివిల్స్ వంటి ఉన్నత లక్ష్యాలపై అవగాహన కల్పించడమే మా లక్ష్యము అని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ నాయకులు, ప్రభుత్వ ఉపాధ్యాయులు, ఎంఈఓ లు, తల్లిదండ్రులు పాల్గొన్నారు

ఇరిగేషన్ శాఖను భ్రష్టుపట్టించిన ఘనత కాకాణిదే

- మొదటి పేజీ తరువాయి

కూటమి ప్రభుత్వం వచ్చాక నీటి సంఘాల ఆధ్వర్యంలో, రైతుల పర్యవేక్షణలో పారదర్శకంగా పనులు జరుగుతున్నాయనీ తెలిపారు .ప్రతి కాలువ విషయంలో పనిచేయడానికి ముందు, తర్వాత జీపీఎస్ ఆధారిత ఫొటోలు తీస్తున్నామని తెలిపారు.

రైతులకు ఉపయోగపడేలా పనులు జరుగుతుండటం జీర్ణించుకోలేని కాకాణి గోవర్ధన్ రెడ్డి అవినీతి అంటూ పెడబొబ్బలు పెడుతున్నాడన్నారు. అన్నదాతకు ఉపయోగపడేలా పారదర్శకంగా పనులు జరుగుతుంటే ఒర్వలేకపోతున్నాడనీ తెలిపారు .కాకాణి తీరు దెయ్యాలు వేదాలు వల్లించినట్టుగా ఉందన్నారు .మనుబోలు మండలం బద్దెవోలులో కలుజుపై కనీసం పార పెట్టకుండా సర్వీసు రోడ్డు వేసినట్లు, కాలువ పూడికతీసినట్లు రూ.30 లక్షలు డ్రా చేసిన చరిత్ర కాకాణిదే అని విమర్శించారు.

బద్దెవోలులో ఈ అవినీతి దందాని చూపించేందుకు మేం సిద్ధంగా ఉన్నాం

ఒక్క బద్దెవోలులోనే కాదు....సర్వేపల్లి నియోజకవర్గ వ్యాప్తంగా వందల పనుల విషయంలో ఇలాగే బిల్లులు చేసేసుకున్నారు

అక్కంపేటలో పనులు చేయకుండానే బిల్లులు చేసుకున్న దోపిడీ పర్వాన్ని మా నాయకుడు సోమిరెడ్డి మీడియాకు ప్రత్యక్షంగా చూపించారనీ తెలిపారు. కాలువల రెగ్యులేటర్లకు గేట్లు బిగించే విషయంలోనూ వందల కోట్ల దోపిడీ జరిగిందన్నారు.

వైసీపీ పాలనలో చూసినంత దోపిడీ పర్వం, కాకాణి లాంటి నాయకుడిని మా చరిత్రలో చూడలేదన్నారు. నెల్లూరులో వేములపాటిచెరువు పేరుతో రూ.80 లక్షలు బిల్లులు చేసుకున్నామని నోటికొచ్చినట్టు మాట్లాడాడు. ఆ చెరువు ఎక్కడుందో కాకాణే చూపించాలన్నారు .సర్వేపల్లి రిజర్వాయర్ పరిధిలో నెల్లూరు నగరంలోనూ పారదర్శకంగా పనులు జరిగాయి..ప్రతి పని జరిగే ప్రక్రియను ఫొటొలు, వీడియోలతో రికార్డు చేసివున్నామని తెలిపారు .ప్రతి పనిని 100 శాతం పారదర్శకంగా చేయాల్సిందేనని ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి పదేపదే చెబుతున్నారు సోమిరెడ్డి ఆదేశాలతో ఎక్కడా అక్రమాలకు తావులేకుండా రైతులకు ఉపయోగపడేలా పనులు జరుగుతున్నాయి

పనులు చేస్తేనే బిల్లులు చేయాలని, లేదంటే తానే చర్యలకు సిఫార్సు చేస్తానని అధికారులకు అనేకమార్లు స్పష్టమైన హెచ్చరికలు జారీ చేశారు. పనులు చేయకుండానే కోర్టులను ఆశ్రయించి బిల్లులు చేసుకుంటున్న చరిత్ర కాకాణి అండ్ బ్యాచ్ దన్నారు. సర్వేపల్లి నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి ఓర్వలేకే నిత్యం సోమిరెడ్డిపై అవాస్తవాలను ప్రచారం చేయడమే కాకాణి పనిగా పెట్టుకున్నాడన్నారు.

గతంలో సోమిరెడ్డి కుటుంబానికి విదేశాల్లో వెయ్యి కోట్ల ఆస్తులన్నాడు...అవి ఎక్కడున్నాయో చూపలేక ఇప్పుడు కోర్టు చుట్టూ తిరుగుతున్నాడు అన్నారు. ఈ కార్యక్రమంలో కనుపూరు కాలువ ప్రాజెక్టు కమిటీ చైర్మన్ వర్ధినేని మస్తాన్ నాయుడు, మనుబోలు పీఏసీఎస్ అధ్యక్షుడు పొన్నూరు రామకృష్ణయ్య, సర్వేపల్లి డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్ చల్లా నాగార్జునరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

డెంగ్యూ రహిత సమాజ నిర్మాణమే లక్ష్యం: డా. బాలు

శ్రీకాళహస్తి మే 16 (మనసులో మాట) : డెంగ్యూ నివారణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా పనిచేయాలని డాక్టర్ బాలు పిలుపు నిచ్చారు. జాతీయ డెంగ్యూ దినోత్సవాన్ని పురస్కరించు కొని శనివారం పట్టణంలోని యూపీహెచ్సీ, శ్రీరామ్‌నగర్ కాలనీలో డాక్టర్ బాలు ఆధ్వర్యంలో డెంగ్యూ అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డెంగ్యూ అనేది దోమల ద్వారా వ్యాపించే ప్రమాదకర వ్యాధి అని తెలిపారు. పరిశుభ్రత పాటించడం ద్వారా ఈ వ్యాధిని సమర్థవంతంగా నివారించవచ్చన్నారు. ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా పాత టైర్లు, కొబ్బరి చిప్పలు, కూలర్లు, నీటి డబ్బాలు వంటి ప్రాంతాల్లో దోమలు ఎక్కువగా పెరిగే అవకాశం ఉందని పేర్కొన్నారు. నీటి నిల్వలను వారానికి ఒకసారి తప్పనిసరిగా శుభ్రం చేయాలని ప్రజలకు సూచించారు. జ్వరం, తలనొప్పి, కీళ్ల నొప్పులు, వాంతులు వంటి లక్షణాలు కనిపించిన వెంటనే సమీప ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి వైద్యులను సంప్రదించాలని ఆయన తెలిపారు. స్వయంగా మందులు వాడకుండా వైద్యుల సూచనల మేరకు చికిత్స పొందాలని సూచించారు. దోమల నివారణ కోసం పూర్తి చేతుల దుస్తులు ధరించడం, దోమతెరలుఉపయోగించడం, ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ఎంతో అవసరమని డాక్టర్ బాలు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలు, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా శ్రీ తిరుపతి గంగమ్మ తల్లి జల్లి కార్యక్రమం

పలమనేరు మే 16(మనసులో మాట): గత నెల 30వ తేదీ గంగమ్మ చాటు నిర్వహించారు. అప్పటినుండి ఒక్కో కులస్తులు గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. ఈ క్రమంలో మే 14 వ తేదీ గంగమ్మ శిరస్సు మెరవని, 15వ తేదీ గంగమ్మ తల్లి విశ్వరూప దర్శనం, మే 16వ తేదీ గంగమ్మ తల్లిని జల్లీకి తరలించారు. గత 16 రోజులుగా గంగమ్మ గుడి చైర్మన్ శ్రీధర్ పాలక వర్గ సభ్యులు అందరూ కలసి మెలసి గంగమ్మ జాతరను విజయవంతంగా నిర్వహించారు. అందులో భాగంగా గంగమ్మ తల్లికి తమిళనాడు రాష్ట్రంలోని తిరుచి నుండి ప్రత్యేక పూలు తీసుకొచ్చి గంగమ్మకు అలంకరణలు చేపట్టారు. గంగమ్మ తల్లి ఒక్కో రోజు భక్తులకు దర్శనాలు ఏర్పాటు చేశారు. ఈ నేపథ్యంలో మారెమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం గంగమ్మకు పుట్టింటి నుండి సారెను సాంప్రదాయ బద్ధంగా నిర్వహించారు. పోలీసులు గంగమ్మ జాతరకు 300 మంది పోలీసులను ఏర్పాటు చేశారు ఇందులో డిఎస్పి డేగల ప్రభాకర్ పర్యవేక్షణలో పండుగ లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు చేపట్టారు. ప్రత్యేకంగా పలమనేరు అర్బన్ సిఐ మోహన్ రెడ్డి గంగవరం సీఐ రాంభూపాల్, ఎస్సై లోకేష్ రెడ్డి, ఎస్సై స్వర్ణ తేజ, వీరందరూ కలసి గంగమ్మ జాతరలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా జాగ్రత్తలు తీసుకున్నారు. ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డికి ప్రత్యేకంగా పాలకవర్గ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం గంటవూరు బీసీ కాలనీ నందు నివాసం ఉంటున్న స్వర్ణ నంది అవార్డు గ్రహీత, డాక్టర్ మురుగన్ కు గంగమ్మ గుడి చైర్మన్ శ్రీధర్ తో పాటు పాలకవర్గ సభ్యులందరూ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం శ్రీ తిరుపతి గంగమ్మ జాతరను విజయవంతంగా నిర్వహించినందుకు ప్రజలకు గంగమ్మ గుడి చైర్మన్ శ్రీధర్ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

జాతీయ డెంగు నివారణ దినోత్సవం

పలమనేరు మే 16 (మనసులో మాట): జాతీయ డెంగ్యూ దినోత్సవ సందర్భంగా యుపిఎస్సి పాతపేట మరియు పిఎస్సి గంగవరం లలో డాక్టర్ మౌనిక డాక్టర్ శ్రీనివాసులు, ఆధ్వర్యంలో సబ్ యూనిట్ అధికారి జయశంకర్ పర్యవేక్షణలో ర్యాలీలు, ప్రతిజ్ఞ చేయించారు. ఇందులో భాగంగా డెంగ్యూ నివారణలో సమాజం భాగస్వాములు తప్పనిసరి అను నినాదమును ప్రజలలో తీసుకెళ్లాలని అలాగే పరిశీలించండి, శుభ్రం చేయండి, మూతలు పెట్టండి చెక్, క్లీన్, కవర్ అనే విషయాలో ప్రజలు అవగాహన కలిగి మంచినీటి నిల్వలుమురికి నీటి నిలువలు లేకుండా ఇంటి చుట్టుప్రక్కల పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఇలాంటి సందేశాలను ముఖ్యంగా యువతీ యువకులు సమాజ బాధ్యతగా వహించి బాధ్యతగల పౌరులుగా ఉండాలని ప్రతి ఒక్కరూ ఇంకొకరికి పరిశుభ్రత విషయంలో ఆదర్శంగా ఉండాలని సూచించి పురవీధులకుండా ర్యాలీ నిర్వహించడం జరిగినదన్నారు. ప్రజలు ఆరోగ్య సిబ్బంది చే ప్రతిజ్ఞ చేయించి అటు దిశగా ప్రతి ఒక్కరూ ముందడుగు వేయాలని తెలియజేయడం జరిగినదన్నారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది కుసుమకుమారి, జ్యోతి ఈశ్వర్, బలరాం, రవి, ఆశలు భార్గవి కైరున్ నాగ మణి,సుజాత, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర కార్యక్రమం ద్వారా

గ్రామాల సమగ్ర పారిశుధ్యం

స్వచ్ఛత కేవలం అధికారుల బాధ్యత మాత్రమే కాదు

- ప్రతి ఒక్కరూ తమ కుటుంబ ఆరోగ్య క్షేమం కోసం భాగస్వాములు కావాలి - జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి

- పారిశుధ్య నిర్వహణ లో ప్రతి ఒక్కరూ బాధ్యత గా వ్యవహరించాలి - కమలాపురం శాసన సభ్యులు

చెన్నూరు, మనసులో మాట,మే, 16, స్వచ్ఛత కేవలం అధికారుల బాధ్యత మాత్రమే కాదు. ప్రతి ఒక్కరూ తమ కుటుంబ ఆరోగ్య క్షేమం కోసం భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి పిలుపు నిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం స్వర్ణాంధ్ర కార్పొరేషన్ ద్వారా ప్రతినెలా మూడవ శనివారం అత్యంత ప్రాధాన్యత తో నిర్వహిస్తున్న స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్య క్రమములో భాగంగా.ఈ మాసం సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధం థీమ్ గా..స్వర్ణాంధ్ర–స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం లో చెన్నూరు మండలం బయనపల్లి గ్రామ పంచాయతీ లో స్వర్ణాంధ్ర– స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి, కమలాపురం శాసన సభ్యులు పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఈ సంద్భరంగా జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి మాట్లాడుతూ ముఖ్యమంత్రి గారు మైదుకూరు పట్టణంలో ప్రారంభించిన 'స్వర్ణాంధ్ర – స్వచ్ఛాంధ్ర' కార్యక్రమం ద్వారా జిల్లా వ్యాప్తంగా పారిశుధ్యంపై ప్రజల్లో నిరంతర అవగాహన కల్పిస్తూ,పర్యావరణ పరిరక్షణకు కట్టుబడి ఉన్నామని జిల్లా కలెక్టర్ తెలిపారు.ప్రతి నెల మూడవ శనివారం నిర్వహించే ఈ కార్యక్రమాన్ని కేవలం ఆ ఒక్క రోజుకే పరిమితం చేయకుండా,నిరంతర ప్రక్రియగా మార్చి క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేయాలని ఆయన అధికారులను, ప్రజాప్రతినిధులను ఆదేశించారు. గత 14 నెలలుగా జిల్లాలో పారిశుధ్యం మెరుగైందని, రోడ్ల పక్కన పేరుకుపోయిన ప్లాస్టిక్, చెత్త కుప్పలను చాలావరకు తొలగించామని చెప్పారు. ప్రతి ఇంటా తడి, పొడి చెత్తను విడివిడిగా సేకరించి, వాటిని సాంకేతిక పద్ధతుల్లో వర్మీ కంపోస్ట్‌గా మార్చి వ్యవసాయానికి ఉపయోగపడేలా రీసైక్లింగ్ చేస్తున్నట్లు వివరించారు. చెత్త నుండి సంపద సృష్టించే వ్యాపారం దేశవ్యాప్తంగా సుమారుగా 14 వేల కోట్ల రూపాయలకు చేరిందని ఆయన పేర్కొన్నారు.

ఆరోగ్య రక్షణ లో ఒకప్పుడు ఏడాదికి ఒక ఇంట్లో 2–3 కేజీల ప్లాస్టిక్ వ్యర్థాలు వచ్చేవి, కానీ నేడు నెలకు 5–6 కిలోల ప్లాస్టిక్ వ్యర్థాలు వస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు.ప్లాస్టిక్ దుర్వినియోగం వల్ల పర్యావరణమే కాకుండా ప్రజల ఆరోగ్యం తీవ్రంగా దెబ్బతింటోందని, గతంలో వెయ్యి మందిలో ఒకరికి ఇద్దరికి వచ్చే క్యాన్సర్ మహమ్మారి, నేడు 70 నుండి 80 మందికి వచ్చే ప్రమాదకర పరిస్థితి ఏర్పడిందని డాక్టర్ల నివేదికలను బట్టి స్పష్టమవుతోందని హెచ్చరించారు.

వ్యవసాయ రంగంలో డ్రిప్ ఇరిగేషన్ పైపులు, మల్చింగ్ షీట్ల వాడకం పెరిగి పంట దిగుబడి పెరుగుతున్నప్పటికీ, కొందరు రైతులు పంట అయిపోయిన తర్వాత ఆ ప్లాస్టిక్ షీట్లను పొలంలోనే వదిలేసి రోటవేటర్లతో దున్నుతున్నారని అన్నారు.దీనివల్ల భూమిలో 'మైక్రో ప్లాస్టిక్స్' (కంటికి కనిపించని ప్లాస్టిక్ కణాలు) చేరి,అవి పంటల ద్వారా మళ్లీ మానవ శరీరంలోకి ప్రవేశిస్తున్నాయని,కాబట్టి రైతులు మల్చింగ్ షీట్లను సేకరించి రీసైక్లింగ్‌కు పంపాలని విజ్ఞప్తి చేశారు.

గ్రామాల్లోని పంచాయతీ కార్యదర్శులు, సర్పంచులు, వార్డు సభ్యులు,ఎంపీడీఓలు, డీపీఓలు, జిల్లా పరిషత్ సీఈఓ ఈ కార్యక్రమంపై నిరంతర పర్యవేక్షణ ఉంచాలని, స్వచ్ఛత కేవలం అధికారుల బాధ్యత మాత్రమే కాదని, ప్రతి ఒక్కరూ తమ కుటుంబ ఆరోగ్య క్షేమం కోసం భాగస్వాములు కావాలని ఆయన కోరారు.

కమలాపురం శాసన సభ్యులు పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి మాట్లాడుతూ

స్వర్ణాంధ్ర – స్వచ్ఛాంధ్ర లేదా స్వచ్ఛ గ్రామం – స్వర్ణ గ్రామం లో ప్రతి ఒక్కరూ బాధ్యతగా భాగ స్వామ్యం కావాలని కోరారు. సొంత ఇంటి పట్ల మనకు ఎలాంటి బాధ్యత ఉంటుందో,మన ఊరి పట్ల కూడా అలాంటి బాధ్యత ఉండాలనే ఉద్దేశంతో ప్రజలు, ప్రజాప్రతినిధులు పని చేయాలన్నారు.

ఈ వారం ప్లాస్టిక్ వ్యర్థాల నియంత్రణపై అవగాహన కార్యక్రమం చేపట్టడం అభినందనీయమన్నారు. నేడు సమాజంలో క్యాన్సర్ రేటు విపరీతంగా పెరగడానికి ప్లాస్టిక్ వ్యర్థాలే ముఖ్య కారణమని డాక్టర్లు, నివేదికలు స్పష్టం చేస్తున్నాయని హెచ్చరించారు. హోటళ్ల నుండి ప్లాస్టిక్ డబ్బాల్లో వేడి వేడి రసం, కవర్లలో కూరలు తెచ్చుకోవడం వల్ల ఆ ప్లాస్టిక్ కరిగి మన కడుపులోకి పోయి క్యాన్సర్‌కు దారితీస్తోందన్నారు. అలాగే టీ, కాఫీలను ప్లాస్టిక్ కప్పులలో తాగడం కూడా ప్రమాదకరమన్నారు. ఇవన్నీ ఒక్కరోజులో కాకపోయినా మెల్లమెల్లగా అలవాటు మార్చుకోవాలని, హోటళ్ల నుండి తెచ్చుకోవడానికి మన సొంత గిన్నెలు వాడుకోవడం మంచిదని సూచించారు.

కలెక్టర్ గారి నేతృత్వంలో మండలంలోని గ్రీన్ అంబాసిడర్లందరినీ ఒకచోట చేర్చి నెలకు ఒకటి లేదా రెండు సార్లు ఒక ఊరిని ఎంచుకుని 'ఫుల్ డీప్ క్లీనింగ్' చేసే కార్యక్రమాన్ని రెండు వారాల క్రితం కమలాపురంలో ప్రారంభించామని తెలిపారు. దేవరాజుపల్లె గ్రామంలో దీనిని నిర్వహించామని, వచ్చే వారం చెన్నూరు మండలంలో నిర్వహించడానికి ఎంపీడీఓ తేదీ ఖరారు చేయాలని కోరారు. డీప్ క్లీనింగ్ తర్వాత ఆ ఊరిలో ఎక్కడా చెత్త కుప్పలు లేకుండా చూసే బాధ్యత పంచాయతీ కార్యదర్శులు, స్థానిక నాయకులు తీసుకోవాలన్నారు.రోడ్ల మీద నీళ్లు వదిలే వారిపై కఠినంగా వ్యవహరిస్తామని, ప్రభుత్వం అ శోక్ పిట్స్ కు కావలసిన రింగులు, లేబర్ ఖర్చులు అన్నీ భరిస్తున్నందున పల్లెటూళ్లలో స్థలం ఉన్న ప్రతి ఒక్కరూ వాటిని 100% వాడుకోవాలని, నిర్లక్ష్యంగా రోడ్లపై నీళ్లు వదిలితే ఊరుకోబోమని హెచ్చరించారు. పూర్వం ఎంతో కష్టపడి జిల్లాను ఓడిఎఫ్ గా మార్చామని, అదే స్ఫూర్తితో ఇప్పుడు ఈ క్లీనింగ్ సిస్టమ్‌ను మెయింటైన్ చేయాలన్నారు.

ఐవీఆర్ఎస్ లో 100% పారిశుధ్య సంతృప్తిని చూపిస్తున్న గ్రీన్ అంబాసిడర్ల సేవలను ఎమ్మెల్యే అభినందించారు. గత ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల ఎస్.డబ్ల్యూ.పి.సి కేంద్రాలు మూతపడి, గ్రీన్ అంబాసిడర్లకు జీతాలు కూడా ఇవ్వలేని పరిస్థితి ఉండేదని, ప్రస్తుత కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత వాటన్నింటినీ పునరుద్ధరిస్తున్నామని చెప్పారు.హనుమంతు ఈ వ్యర్థాల సేకరణ కేంద్రాన్ని ఒక పార్కులా తీర్చిదిద్దడం అభినందనీయమన్నారు. గ్రీన్ అంబాసిడర్లను ప్రోత్సహించేందుకు తన వంతుగా రూ. 10,000/– నగదు బహుమతిని అందిస్తున్నట్లు ఎమ్మెల్యే ప్రకటించారు.

గ్రీన్ అంబాసిడర్లను గౌరవించడం అంటే వారిని నెత్తిన పెట్టుకోవడం కాదు, వారు వీధులు శుభ్రం చేస్తుంటే వారి పక్కనే మళ్లీ చెత్త వేయకుండా ఉండటం, రోడ్లపైకి నీళ్లు వదలకుండా ఉండటమే వారికి మనం ఇచ్చే గౌరవమన్నారు. ప్రజలందరూ తడి చెత్త, పొడి చెత్తను విడివిడిగా అందించి వారికి సహకరిస్తే మన ఊర్లు మరింత పరిశుభ్రంగా మారుతాయని ఆయన పిలుపునిచ్చారు.

ఆదర్శవంతమైన స్వచ్ఛ పార్కులుఈ గ్రామ పంచాయతీలో ఎంతో ప్రశాంతమైన వాతావరణంలో, ఒక మంచి పార్కులా తీర్చిదిద్దిన ప్రదేశంలో ఈ సమావేశం నిర్వహించుకోవడం అభినందనీయమన్నారు. ఈ స్వచ్ఛ పార్కును డెవలప్ చేసినందుకు పంచాయతీ కార్యదర్శిని, ఎంపీడీఓను ఆయన మనస్ఫూర్తిగా అభినందించారు. జిల్లాలోని మిగిలిన గ్రామాలు కూడా దీనిని స్ఫూర్తిగా తీసుకుని స్వచ్ఛ పార్కులను అభివృద్ధి చేయాలని కోరారు. ఇలాంటి మంచి పనులకు నిధుల కొరత లేదని,అవసరమైన నిధులు తీసుకువచ్చే బాధ్యతను తాము, ఎమ్మెల్యే గారు తీసుకుంటామని భరోసా ఇచ్చారు.

గ్రీన్ వాలంటీర్లకు గౌరవం:మన పరిసరాలను శుభ్రంగా ఉంచడంలో నిరంతరం శ్రమిస్తున్న గ్రీన్ వాలంటీర్ల సేవలను మనం మరువకూడదని కలెక్టర్ గుర్తుచేశారు.వారిని గౌరవించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని, వారి విగ్రహాన్ని ప్రతిష్టించడం వారికి మనం ఇచ్చే నిజమైన గౌరవమని పేర్కొన్నారు.

ఈ సమావేశం ముగింపులో డీపీఓ వెంకటసుబ్బయ్య ఆధ్వర్యంలో కలెక్టర్, ఎమ్మెల్యే, అధికారులు, ప్రజాప్రతినిధులు మరియు గ్రామ ప్రజలందరూ పరిశుభ్రత కోసం నిరంతరం శ్రమిస్తామని, ప్లాస్టిక్ రహిత పర్యావరణాన్ని నిర్మిస్తామని, భవిష్యత్తు తరాలకు ఆరోగ్యవంతమైన, సుభిక్షమైన, ఆనందకరమైన ఆంధ్రరాష్ట్రాన్ని అందించడానికి స్వర్ణాంధ్ర – స్వచ్ఛాంధ్ర నిర్మాణంలో భాగస్వాములమవుతాము" ప్రతిజ్ఞ చేశారు.

ఈ కార్యక్రమంలో జెడ్పీ సి ఈ ఓ సుబ్రమణ్యం,డి పీ ఓ వెంకట సుబ్బయ్య,ఆర్ డి ఓ చిన్నయ్య,డి డి ఓ మైథిలీ, ఎం పిడిఓ.కిరణ్ మోహన్ రావు.డిప్యూటిఎంపిడిఓలు.రామచంద్ర రెడ్డి . రామ్మోహన్ రెడ్డి .తాసిల్దార్. విజయ కుమారి.ఎంఇఓగంగిరెడ్డి.తెలుగుదేశంపార్టీ అధ్యక్షుడు కల్లూరు విజయభాస్కర్ రెడ్డి.వెంకటసుబ్బరెడ్డి నాయకులు.సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

పెట్రోల్ , డీజిల్ రేట్లను వెంటనే తగ్గించాలి

- సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సి.హెచ్ ప్రభాకర్ , ఏ. ఐ.టి.యు .సి జిల్లా అధ్యక్షులు కొమ్మి నారాయణ

నెల్లూరు /గూడూరు (మనసులో మాట) మే 16: కేంద్ర ప్రభుత్వం పెంచిన పెట్రోల్ , డీజిల్ రేట్లను వెంటనే తగ్గించాలని సి.హెచ్.ప్రభాకర్ , ఏ.ఐ.టి. యు.సి జిల్లా అధ్యక్షులు కొమ్మి నారాయణ లు పేర్కొన్నారు. శనివారం గూడూరు పట్టణంలోని టవర్ క్లాక్ వద్ద సీపీఐ, ఏ. ఐ .టి. యు.సి ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీజేపీ 12 సంవత్సరాలుగా దేశ ప్రజల పైన పెట్రోల్ , డీజిల్ ధరలను విపరీతంగా పెంచి ప్రజల పై మోయలేని భారాలను వేశారని పేర్కొన్నారు.ప్రజల దృష్టిని మరల్చడంకోసం జాతీయ భావం, మతం ముసుగులో ప్రజలను మోసం చేస్తున్నారని ఎద్దేవా చేశారు. ఇప్పుడు పెరిగిన పెట్రోల్ , డీజిల్ వలన నిత్యవసర సరుకులు పెరిగి సామాన్యుల పై భారం పడిందన్నారు. పూర్తిగా రవాణా రంగం అస్తవ్యస్తం అయిందన్నారు. ఇకనైనా పెంచిన పెట్రోల్ , డీజిల్ ధరలను తగ్గించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి జి.శశి కుమార్ , సీపీఐ పట్టణ కన్వీనర్ సునీల్ , చిల్లకూరు మండల కార్యదర్శి రమేష్, , రాఘవులు , వెంకటయ్య , రిజ్వాన్, మోహన్ , వెంకటేశ్వర్లు , హఫీజ్ , తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ ని ప్రైవేట్ పరం చేయడం అన్యాయం...

గూడూరు (మనసులో మాట) మే 16: ఎంప్లాయీస్ యూనియన్ ఆధ్వర్యంలో గూడూరు ఆర్టీసీ డిపో వద్ద గేట్ మీటింగ్, ధర్నా కార్యక్రమం జరిగింది.గూడూరు డిపో అధ్యక్షులు వై వి నారాయణ, ఎస్కె . జిలాని భాష ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమం లో ఎలక్ట్రికల్ బస్సు లను ప్రవేశ పెట్టి ఆర్టీసీ డిపోలను ప్రవేట్ వారికి అప్పగించే విధానాన్ని మానుకోవాలి అని, అలాగే ఎలక్ట్రిల్ బస్సు లను కూడా ఆర్టీసీ సిబ్బంది ద్వారానే నడపాలని, ఉద్యోగుల డి ఏ , పి ఆర్ సి బకాయిలు చెల్లించాలని, 2023 నుండి రావాల్సిన పి ఆర్ సి ఆలస్యం అవుతున్నందున వెంటనే ఐ ఆర్ ప్రకటించి, పి ఆర్ సి కమీషనర్ నియమించాలని, ప్రభుత్వం మే కొత్త బస్సు లను కొనుగోలు చేసి ప్రయాణికులకు మెరుగైన రవాణా సౌకర్యంలు కలిపించాలని, అన్ని విభాగాలలో కాళీలు భర్తీ చేసుకొనుటకు ఉద్యోగ నియామకాలు చేపట్టాలని రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పి . సుబ్రహ్మణ్యం రాజు, డిపో అధ్యక్షులు వై. వి.నారాయణ మాట్లాడినారు. ఈ ధర్నా కార్యక్రమం లో అధికసంఖ్యలో ఉద్యోగులు పాల్గొన్నారు.

స్వర్ణాంధ్ర –స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం

పలమనేరు మే 16(మనసులో మాట): కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు స్వర్ణాంధ్ర– స్వచ్ఛ ఆంధ్ర లో భాగంగా ప్రతి నెల ప్రతి మూడవ శనివారం పారిశుద్ధ్య నిర్వహణ నిర్వహించాలని ఆదేశించారు. పలమనేరు పురపాలక సంఘ కార్యాలయం నుండి అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మున్సిపల్ కమిషనర్ రమణారెడ్డి మాట్లాడుతూ.... ప్రజలందరూ ప్లాస్టిక్ బదులు బట్ట సంచులను పేపర్ సంచులను వినియోగించాలని తెలిపారు. నివాసాలలో జరిగే శుభకార్యాలకు ప్లాస్టిక్ ప్లేట్లు గ్లాసులు బదులు స్టీల్ పునర్వినియోగ పాత్రలను మాత్రమే వినియోగించాలని కోరారు. ఇంటి వద్ద ఉత్పత్తి అయ్యే చెత్తను పారిశుద్ధ కార్మికులు మీ ఇంటి కీ వచ్చినప్పుడు వారికి మాత్రమే అందించాలని తెలిపారు. హోమ్ కంపోస్టింగ్ ను ప్రతి ఒక్కరూ పాటించాలని సూచించారు. పలమనేరు పురపాలక సంఘం మెప్మా వారి సహకారంతో సహకారంతో తయారుచేసిన జూట్ బ్యాగులను వీధి విక్రయ దారులకు అందించాలన్నారు. పురపాలక సంఘ కార్యాలయం నందు పట్టణ ప్రజలచే స్వచ్ఛ ప్రతిజ్ఞ చేయించారు. పెద్ద చెరువు పరిసర ప్రాంతాల యందు పూడికతీత పనులను పరిశీలించి పారిశుద్ధ్య కార్మికులకు తగు సూచనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రమణారెడ్డి, మున్సిపల్ మేనేజర్ ఖాదర్ మోహిద్దీన్, సానిటరీ ఇన్స్పెక్టర్ బాబు రెడ్డి నాయక్, మెప్మా సీ.ఎం ఏం,బాబా, పలమనేరు పరిరక్షణ సమితి సభ్యులు, ఆర్పీలు, సచివాలయ సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జిల్లా కలెక్టర్ చెరుకూరి శ్రీధర్, కమలాపురం శాసనసభ్యులు. పుత్తా కృష్ణ చైతన్య రెడ్డిలకు

60 దాటిన వెటరన్, జర్నలిస్టులకు పెన్షన్ ఇళ్ల స్థలాలు మంజూరు విషయంపై వినతి

చెన్నూరు, మనసులో మాట,మే,16, రాష్ట్రవ్యాప్తంగా 60 సంవత్సరాలు దాటిన వెటరన్ జర్నలిస్టులు 900 వందల మంది ఉన్నారు. వైయస్సార్. కడప జిల్లా వ్యాప్తంగా 60 సంవత్సరాలు దాటినవారు 22 మంది ఉన్నారు. ఇతర రాష్ట్రాల్లో జర్నలిస్టులకు కల్పిస్తున్న పెన్షన్ సౌకర్యం మాదిరిగానే రాష్ట్రంలో వెటరన్ జర్నలిస్టులకు పెన్షన్స్ సౌకర్యం. ఇండ్ల స్థలాలు మంజూరు చేసేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ చెరుకూరి శ్రీధర్. కమలాపురం శాసనసభ్యుడు. పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి ఇరువురికి శనివారం చెన్నూరు మండలం బయనపల్లె (కొండపేట) గ్రామంలో స్వర్ణాంధ్ర– స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాల్లో పాల్గొన్న కలెక్టర్. ఎమ్మెల్యే.కి వెటరన్ జర్నలిస్టులు . నాన్యంపల్లి గోపాలకృష్ణ. చీర్ల చెన్నయ్య వినత పత్రం ద్వారా వారికి వివరించారు. ఇతర రాష్ట్రాల్లో ఇప్పటికే జర్నలిస్టులకు పెన్షన్ సౌకర్యం కల్పిస్తున్నారని మాకు కూడా పెన్షన్ సౌకర్యం కల్పించాలని వారికి సూచించారు. అలాగే ఇళ్ల స్థలాలు కూడా కేటాయించాలని కోరారు. జిల్లా కలెక్టర్ చెరుకూరి శ్రీధర్. శాసనసభ్యుడు పుత్త కృష్ణ చైతన్య రెడ్డి సానుకూలంగా స్పందిస్తూ ఈ విషయాన్ని రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని ఇరువురు హామీ ఇచ్చారు. కమలాపురం శాసనసభ్యుడు పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి మాట్లాడుతూ జర్నలిస్టుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడిందని అందరికీ మేలు చేసే విధంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చొరవ తీసుకుంటున్నారని తెలిపారు.

ప్లాస్టిక్ నివారణ కోసం అందరం కలిసి యుద్ధం చేయాలి

పెద్దపంజాణి (మనసులో మాట మే 16): ప్లాస్టిక్ నివారణ కోసం గ్రామస్తులు అధికారులు సమన్వయంతో కలసి యుద్ధం చేయాలని పెద్దపంజాణి ఎంపీడీవో బాలాజీ పేర్కొన్నారు. ప్రతినెల మూడవ శనివారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. శనివారం ఈ మేరకు మండలంలో అన్ని పంచాయతీలు ప్రత్యేక పారిశుద్ధ్య నిర్వహణ కార్యక్రమాలను పంచాయతీ అభివృద్ధి అధికారులు చేపట్టారు. పెద్దపంజాణి మండలం రాయలపేట గ్రామపంచాయతీలో నిర్వహించిన – స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా చెత్త నుండి సంపద తయారీ కేంద్రము శుభ్రం చేయడమైనది. గ్రామస్తులకు ప్లాస్టిక్ నివారణ మరియు ప్రభుత్వం చే నిర్వహించబడు ఐవిఆర్ఎస్ కాల్స్ మీద అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో బాలాజీ మాట్లాడుతూ ప్లాస్టిక్ వాడకం మానవాళికి చాలా ముప్పన్నారు. రాబోయే తరంలో ప్లాస్టిక్ వాడకం వల్ల ప్రజలు నానా ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని ఆయన వివరించారు. భూమిలో ప్లాస్టిక్ కరిగిపోదని ఎన్ని సంవత్సరాలైనా అలాగే ఉంటుందని ఇది పూర్తిగా మానవాళిని దెబ్బతీస్తుందని దీని ద్వారా ప్రజలు లేని ఇబ్బందులు కొని తెచ్చుకున్నట్లు ఉంటుందని ఆయన పేర్కొన్నారు. ప్లాస్టిక్ నివారణ కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక జీవోలను సైతం మంజూరు చేసిందని వీటిని గ్రామస్థాయి నుంచి ఇంప్లిమెంటేషన్ చేయాలన్నారు. గ్రామాల్లో పంచాయతీ సిబ్బంది దుకాణదారులకు నోటీసులు జారీచేసి ప్లాస్టిక్ వాడకం పూర్తిగా తగ్గించాలని ఆయన కోరారు.ఈ డిప్యూటీ ఎండిఓ శారదా దేవి మరియు పంచాయతీ అభివృద్ధి అధికారి రెడ్డి శేఖర్ సచివాలయం సిబ్బంది శానిటేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

రాజంపేటలో భారీ ఉద్యోగ మేళా..

-15 ప్రముఖ కంపెనీలతో నియామకాలు

కడప మే 16 (మనసులో మాట): వైఎస్సార్ కడప జిల్లా జిల్లా ఉపాధి కార్యాలయం మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఈ నెల 17న భారీ ఉద్యోగ మేళా నిర్వహించనున్నట్లు కడప జిల్లా ఉపాధి అధికారి ఎ. సురేష్ కుమార్ తెలిపారు. ఆదివారం ఉదయం 9 గంటలకు రాజంపేటలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో, రైల్వే స్టేషన్ సమీపంలో ఉన్న వర్తలూరు రోడ్డులో ఈ ఉద్యోగ మేళా జరగనుంది.ఈ జాబ్ మేళాలో 15 ప్రముఖ కంపెనీలు పాల్గొననున్నాయని, పదో తరగతి, ఇంటర్మీడియట్, ఐటీఐ, డిప్లొమా, డిగ్రీ అర్హత కలిగిన అభ్యర్థులు హాజరుకావచ్చని పేర్కొన్నారు. 18 నుండి 40 సంవత్సరాల మధ్య వయస్సు గల మహిళా, పురుష అభ్యర్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు.

అభ్యర్థుల ప్రతిభ, అర్హతలను బట్టి నెలకు రూ.13 వేల నుంచి రూ.50 వేల వరకు జీతభత్యాలు కలిగిన ఉద్యోగాలు అందించనున్నట్లు తెలిపారు. ఉద్యోగ మేళాకు హాజరయ్యే అభ్యర్థులు తమ విద్యార్హతలకు సంబంధించిన సర్టిఫికెట్లు, ఫోటోలు వెంట తీసుకురావాలని సూచించారు.

ఆసక్తిగల నిరుద్యోగ యువత పెద్ద సంఖ్యలో పాల్గొని తమ అర్హతలకు అనుగుణమైన ప్రైవేట్ ఉద్యోగాలను పొందాలని జిల్లా ఉపాధి అధికారి ఎ. సురేష్ కుమార్ కోరారు.

జర్నలిస్ట్ యూనియన్ నూతన కమిటీ ఎన్నిక

బాలాయపల్లి (మనసులో మాట) : తిరుపతి జిల్లా బాలాయపల్లి మండలం జర్నలిస్ట్ యూని యన్ నూతన కమిటీ ని ఏకగ్రీవంగా శనివారం తీర్మానిం చారు. గౌరవ అధ్యక్షులుగా దుర్తాటి విజయ్ భాస్కర్, అధ్యక్షులుగా వప్పతోట్టి పాండురంగయ్య, ఉపాధ్యక్షులు గా గంగళపూడి కృష్ణారెడ్డి, ప్రధాన కార్యదర్శి గా దానం సురేంద్ర బాబు, కార్యదర్శి గా ఎం రవి, కోశాధికారి గా ముమ్మడి నిరంజన్ యాదవ్, ఎక్సక్యూటివ్ మెంబెర్స్ గా చెన్నూరు మస్తాన్, గొట్టిముక్కల కుమార స్వామి లు ఎన్నికయ్యారు.

డిసిసిబి చైర్మన్ కలిసిన కృష్ణారెడ్డి

బాలాయపల్లి (మనసులో మాట) :- శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా డిసిసిబి చైర్మన్ ధనుంజయ రెడ్డిని తిరుపతి జిల్లా బాలాయపల్లి మండలం నిడిగల్లు గ్రామ సహకార సంఘం అధ్యక్షుడు కృష్ణారెడ్డి శనివారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేశారు. ఈ సందర్భం గా రైతు యొక్క సమస్యలపై ఆయనతో చర్చించారు. ఎడ కారు పంటలకు సంబంధించిన ఎరువులు విషయాలు, రైతులు పడుతున్న సమస్యలు పండించిన పంటకు మద్దతు ధర కల్పించాలని వివిధ సమస్యలపై ఆయన చర్చించారు. రైతులకు కార సంఘం ద్వారా అందిస్తున్న రుణాలు సబ్సిడీలో అందిస్తున్న ఎరువులపై ఆయనతో క్షమించారు. ఆయన రైతులకు ఎల్లవేళలా అండగా ఉంటానని డిసిసి చైర్మన్ ధనుంజయ రెడ్డి హామీ ఇచ్చారు.

పెరిగిన ఇంధన ధరలకు వ్యతిరేకంగా ఆటో కార్మికులు ఆందోళన

సూళ్లూరుపేట (మనసులో మాట) మే 16: తిరుపతి జిల్లా సూళ్లూరుపేటలో పెరిగిన ఇంధన ధరలకు వ్యతిరేకంగా ఆటో కార్మికులు ఆందోళనకు దిగారు. ఆర్టీసీ బస్టాండ్ సమీపంలోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం వద్ద ఆటో యూనియన్ ఆధ్వర్యంలో నిర్వహించిన నిరసన కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో ఆటో కార్మికులు పాల్గొన్నారు. జిల్లా అధ్యక్షుడు లక్ష్మయ్య నేతృత్వంలో ఎర్రజెండాలు చేతబట్టి నినాదాలు చేస్తూ పెట్రోల్, డీజిల్ ధరల పెంపుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. రోజురోజుకూ పెరుగుతున్న ఇంధన ధరలతో ఆటో నడపడం భారంగా మారిందని, సంపాదనంతా ఇంధన ఖర్చులకే సరిపోతోందని కార్మికులు వాపోయారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే స్పందించి ఇంధన ధరలను తగ్గించి ప్రజలకు ఉపశమనం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ నిరసనలో సుబ్రహ్మణ్యం, వెంకటరమణ, కరీం భాయ్, పిట్టీ గోపి, రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

కడప విద్యుత్ భవన్లో స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం

- కడప జిల్లా విద్యుత్ శాఖ అధికారి సోమ శ్రీనివాసులు

కడప,మే 16 (మనసులో మాట): ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి నెల మూడవ శనివారం నిర్వహించే "స్వచ్ఛ ఆంధ్ర దినోత్సవం"లో భాగంగా, ఈరోజు కడప విద్యుత్ భవన్లో "ప్లాస్టిక్ రహిత రాష్ట్రం" అనే విషయానికి అనుగుణంగా ప్రత్యేక శుభ్రత కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి జిల్లా విద్యుత్ శాఖ అధికారి సోమ శ్రీనివాసులు నాయకత్వం వహించారు.

ప్రభుత్వ కార్యాలయాల్లో ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిర్మూలనకు కార్యక్రమాలు నిర్వహించాలన్న ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ఈ కార్యక్రమం విద్యుత్ శాఖలో అమలు చేయబడింది. స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం లో భాగంగా విద్యుత్ భవన్లోని కార్యాలయ ప్రాంగణాల్లో ఉన్న ప్లాస్టిక్ వ్యర్థాలను గుర్తించి తొలగించే చర్యలు చేపట్టారు. శ్రీ సోమ శ్రీనివాసులు గారు స్వయంగా కార్యక్రమాన్ని ప్రారంభించి, ఉద్యోగులతో కలిసి ప్లాస్టిక్‌ను తొలగించే పనిలో పాల్గొన్నారు. ఉద్యోగులంతా స్వచ్ఛందంగా పాల్గొని కార్యాలయాన్ని పూర్తిగా శుభ్రపరిచారు.

ఈ సందర్భంగా ఎస్ ఈ ఉద్యోగులతో కలిసి "ప్లాస్టిక్ రహిత కార్యాలయాల నిర్మాణం కోసం ప్రతిజ్ఞ చేయించారు." పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఉద్యోగి బాధ్యతగా వ్యవహరించాలని, కార్యాలయాల్లో పరిశుభ్రతను నిరంతరం కొనసాగించాలని ఆయన పిలుపునిచ్చారు.

ప్లాస్టిక్ రహిత జీవనం కేవలం కార్యాలయాల్లోనే కాదు, ప్రతి ఇంటిలో, ప్రతి వీధిలో, ప్రతి ప్రజా ప్రదేశంలో పాటించాలి. పర్యావరణాన్ని కాపాడటం మనందరి బాధ్యత. ప్లాస్టిక్‌ను దూరం పెట్టడం ద్వారా ప్రకృతి రక్షణ మాత్రమే కాదు, మీ వ్యక్తిగత జీవితంలోనూ ఆరోగ్యకరమైన, శుభ్రమైన వాతావరణం ఏర్పడుతుందని తెలిపారు. పునర్వినియోగ పదార్థాల వినియోగాన్ని ప్రోత్సహించాలని, ప్లాస్టిక్ సంచులు వంటి హానికర పదార్థాల వినియోగాన్ని పూర్తిగా మానుకోవాలని ఉద్యోగులకు సూచించారు. జిల్లాలోని అన్ని విద్యుత్ కార్యాలయాల్లో ఈ కార్యక్రమాలు నిర్వహించారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ ఉద్యోగులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య

- బడి ఈడు పిల్లలు బడిలో ఉండాలి - ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని రకాల సౌకర్యాలు ఉన్నాయి

పెద్దపంజాణీ (మనసులో మాట మే 16): ప్రైవేట్ పాఠశాలల కన్నా ప్రభుత్వ బడుల్లోనే నాణ్యమైన విద్య లభిస్తోందని పెద్దపంజాణి ఎంపీడీవో బాలాజీ పేర్కొన్నారు. శనివారం పెద్దపంజాణి ఎంపీడీవో కార్యాలయంలో మండల విద్యాశాఖ అధికారులు వెలుగు సిబ్బంది ఉపాధి హామీ సిబ్బంది తో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ విద్యా బోధనలో శిక్షణ కలిగిన ఉపాధ్యాయులు ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్నారని, బడి ఈడు పిల్లల్ని బడిలోనే చేర్చాలని, ఎక్కడా డ్రాప్ అవుట్సు ఉండరాదని, ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని రకాల సదుపాయాలు ఉన్నాయని ఉత్తమమైన విద్య కోసం ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను చేర్పించాలని,

ఆధునిక బోధనా పద్ధతుల ద్వారా,

అనేక వసతులతో సౌకర్యాలతో గ్రామీణ ప్రాంత విద్యార్థుల కోసం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ఎన్నో చర్యలు తీసుకుందని అత్యుత్తమమైన విద్యా బోధన కోసం ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను చేర్పించాలని, ఐసిడిఎస్, అంగన్వాడి వెలుగు సిబ్బంది గ్రామాలలో పిల్లల తల్లిదండ్రులకు అవగాహన కలుగజేసి విద్యాభ్యాసం ఎవరికి ఎక్కడా కుంటు పడకుండా చూడాలని, ప్రభుత్వ పాఠశాలల సౌకర్యాల గురించి అందరికీ తెలియజేయాలని ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశంలో వెలుగు ఏపిఎం నీరజ, ఎంఈఓ గోపాల్ రెడ్డి, ఐసిడిఎస్ సూపర్వైజర్ కల్పన ,వెలుగు సీసీలు, విద్యాశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

నవజీవన్ ఆర్గనైజేషన్ సేవలు అమోఘం

జిల్లా చీఫ్ ప్లానింగ్ ఆఫీసర్ రాజశేఖర్

వెంకటగిరి మే 16 (మనసులో మాట): తిరుపతి జిల్లా వెంకటగిరి పట్టణంలోని అంబేద్కర్ కాలనీ ముందు గల నవజీవన్ స్వచ్ఛంద సంస్థ 30వ సంవత్సరాల సేవలు, వారి కృషి అభినందనీయం ఈ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులను శనివారం ప్రధాన కార్యాలయంలోసత్కరించారు. నవజీవన్ ఆర్గనైజేషన్ గత 30 సంవత్సరాలుగా చేసిన సేవలు వలన నేడు అనేకమంది పేదల జీవితాలలో మార్పు తీసుకురావడం తో ఎంతోమంది అభివృద్ధి చెందారని తిరుపతి జిల్లా చీఫ్ ప్లానింగ్ ఆఫీసర్ రాజశేఖర్ తెలిపారు. వెంకటగిరి పట్టణంలోని నవజీవన్ ఆర్గనైజేషన్ ప్రధాన కార్యాలయంలో సమస్త వ్యవస్థాపక అధ్యక్షుడు కాలవపల్లి సహదేవ అధ్యక్షతన సమస్త 30 సంవత్సరాల వేడుకలను శనివారం అట్టహాసంగా జరిగాయి ఈ సందర్భంగా సహదేవ మాట్లాడుతూ 30 సంవత్సరాలు మునుపు అనిచవేతకు గురైన దళితులు ఆదివాసులు దివ్యాంగులు మహిళలు బడుగు బలహీన వర్గాలు రైతులు పడుతున్న కష్టాలను చూసి వారి జీవితాలలో నూతన జీవిత విధానం తీసుకురావా లనే ధ్యేయంతో సమస్తను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అప్పటినుంచి గడచిన 30 సంవత్సరాలు కాలంలో వెంకటగిరి ప్రధాన కార్యాలయంగా ఏర్పాటు చేసిన సంస్థ, నేడు ఎనిమిది రాష్ట్రాలలో విస్తరించి లక్షలాదిమంది నిరాధారణకు గురైన వర్గాలలో మార్పులు తీసుకువచ్చి వారి కళ్ళల్లో ఆనందం చూడగలిగామని చెప్పారు. ఇదే లక్ష్యంతో సమస్త పేదల కోసం నిరంతరం పనిచేస్తుందని ధీమా వ్యక్తం చేశారు ఈ కార్యక్రమం అనంతరం పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నవజీవన్ సంస్థ డైరెక్టర్ విక్టోరియా, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ లావణ్య, ఎన్జీవో ప్రతినిధులు గంగిరెడ్డి శ్యామ్ కుమార్, ఈశ్వరయ్య, ఇజ్రాయేలు, రాజారెడ్డి రవికాంత్, సమస్త ప్రతినిధులు పాల్గొన్నారు.

సమస్యలు ఉంటే
1098 కాల్ చెయండి
ఐసిడిఎస్.సిడిపీఓ.శాంతమ్మ

చెన్నూరు, మే,16,. చెన్నూరు నందు కిశోరి వికాసం వేసవి సెలవుల కార్యక్రమం శనివారం నిర్వహించడం అయినది .ఈ కార్యక్రమంలో భాగంగా సీడీపీఓ శాంతమ్మ మాట్లాడుతూ పిల్లలకు ఏదైనా సమస్యలు ఎదురైనప్పుడు 1098కి కాల్ చేయాలి, అలాగే పిల్లలకు తల్లిదండ్రులు కానీ బంధువులు కానీ బాల్యవివాహం చేయదలచినారు అని తెలిసిన వెంటనే 1098 కి కాల్ చేయవచ్చు

అలాగే ఎవరైనా పిల్లల్ని టీజ్ చేస్తున్న లేదా చైల్డ్ అబ్యూజ్ కి పాల్పడిన ఇదే నెంబర్ కి కాల్ చేసి చెప్పవచ్చు

మీకు వచ్చే సమస్యలను సమర్థవంతంగా మరియు ధైర్యంగా ఎదుర్కోవాలి అని ఝాజూరా యాక్ట్, బాల్య వివాహాలు, బాలబాలికల భద్రత, దివ్యాంగుల హక్కులు శక్తియాప్ గురించి అవగాహన కల్పించడ మైనది

ఈ కార్యక్రమానికి ఐసిడిఎస్ సీడీపీఓ శాంతమ్మ గారు, ఐసిడియస్ సూపర్వైజర్ గుర్రమ్మ మరియు ఐసిపిఎస్ నందు సోషల్ వర్కర్ గా పనిచేస్తున్న లక్ష్మీ ప్రసన్న మరియు ,అంగన్వాడి కార్యకర్తలు కిశోర బాల బాలికలు పాల్గొనడం అయినది.

మైదుకూరులో కేసీ కెనాల్ చారిత్రక అక్విడెక్ట్ కట్టడం పై మొక్కల తొలగింపు

మైదుకూరు, మనసులో మాట,మే 16.. మైదుకూరు మున్సిపాలిటీ పరిధిలోని మామిళ్లపల్లె సమీపంలో ఉన్న బ్రిటిష్ కాలం నాటి చారిత్రక కేసీ (కర్నూలు-కడప) కెనాల్ అక్విడెక్ట్ కట్టడంపై పెరిగిన మొక్కలు, పొదలను శనివారం వివిధ స్వచ్ఛంద సంస్థలు, రైతు ప్రతినిధుల సహకారంతో విజయవంతంగా తొలగించారు. నిర్వహకులు మాట్లాడుతూ ఈ చారిత్రక కట్టడంపై పెరుగుతున్న మొక్కలను ఇలాగే నిర్లక్ష్యం చేస్తే, వాటి వేర్ల కారణంగా గోడల్లో చీలికలు ఏర్పడి, నీటి లీకేజీలతో కట్టడం పూర్తిగా దెబ్బతినే ప్రమాదం ఉందన్నారు. ఈ ప్రమాదం గురించి రచయితచరిత్రకారుడు బొమ్మిశెట్టి రమేష్ ముందుగా మాకు చెప్పారని వివరించారు. చారిత్రక కట్టడాన్ని రక్షించుకోవాలనే ఉద్దేశంతో శ్రమదానంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు వారు తెలిపారు. ఈ స్వచ్ఛంద కార్యక్రమంలో సహస్ర ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు (చింతకొమ్మదిన్నె మండలం, కొలుములపల్లి పంచాయతీ లింగారెడ్డిపల్లె గ్రామం) చెన్నంరెడ్డి నాగమల్లారెడ్డి, మధుసూదన్ రెడ్డి, మైదుకూరు అమ్మ సేవా సమితి అధ్యక్షుడు శివశంకర్, మైదుకూరు నేస్తం సేవా సమితి సభ్యులు కోగటం కొండారెడ్డి, కర్షకరత్న అవార్డు గ్రహీత పందిటి కృష్ణమూర్తి తదితరులు పాల్గొని మొక్కలను తొలగించినట్లు వెల్లడించారు.

ఆర్టీసీ ఉద్యోగుల ప్రధాన సమస్యలు డిమాండ్లు తీర్చేంతవరకు మా పోరాటాలు ఆగవు..
ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర నాయకులు కేబి నాగార్జున రెడ్డి

ధర్మవరం మే 16 (మనసులో మాట) ఆర్టీసీ ఉద్యోగుల ప్రధాన సమస్యలు డిమాండ్లు తీర్చేంతవరకు మా పోరాటాలు ఆగవు అని ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర నాయకులు కే బి నాగార్జున రెడ్డి, రీజినల్ నాయకులు బి నర్సింలు బుల్లె ఆదినారాయణ తెలిపారు. ఈ సందర్భంగా మే నెల 16, 17 రెండు రోజులపాటు రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ఆర్టీసీ గ్యారేజ్ వద్ద ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నాగార్జున రెడ్డి మాట్లాడుతూ ఆర్టీసీ యాజమాన్యం రాష్ట్ర కమిటీ 39 డిమాండ్లతో ఇచ్చిన మెమోరాండంలోని సమస్యలను వెంటనే పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. ప్రజా రవాణా ప్రభుత్వ ఆధీనంలోనే ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆర్టీసీ విలువైన ఆస్తులను ప్రైవేటు ఆపరేటర్లకు కట్టపెట్టే ఆలోచనను విరమించుకోవాలని, విద్యుత్ బస్సు ఆపరేటర్ల కోసం డిపోలను ఖాళీ చేయించే విధానం మానుకోవాలని, ఎలక్ట్రికల్ బస్సులు ఏపీఎస్ఆర్టీసీ సొంతంగా నిర్వహించాలని తెలిపారు. ప్రయాణికుల భద్రత భరోసా ఆర్టీసీ తోనే సాధ్యము అని వారు స్పష్టం చేశారు. ఆర్టీసీ బస్సులే ముద్దు-ప్రైవేట్ విద్యుత్ బస్సులు వద్దు అన్న నినాదం మారుమోగించారు. ఈ ఉద్యమం ప్రజా రవాణా సంస్థ ఆర్టీసీని కాపాడుకునే ఉద్యమమే తప్ప ప్రభుత్వం వ్యతిరేక ఉద్యమం కాదు అని తెలిపారు. పెండింగ్ లో ఉన్న నైట్ హార్ట్ అరియర్స్ ఇవ్వాలని, అన్ని జిల్లా కేంద్రాల్లో ఆర్టీసీ ఆసుపత్రులను ఏర్పాటు చేయాలని తెలిపారు. కాలం చెల్లిన బస్సుల బ్రేక్డౌన్ కు గ్యారేజ్ ఉద్యోగులను బాధ్యులను చేస్తూ ఇచ్చే పనిష్మెంట్ల విధానాన్ని రద్దు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిపో గ్యారేజీ కార్యదర్శులు ముస్తాబా, మల్లికార్జున, సిస్టం సూపర్వైజర్ సుధాకర్, ఎడిసి మూర్తి ,నాయకులు సివిఆర్ రెడ్డి, జిఎస్ఎన్ రెడ్డి ,బాబు, రామకృష్ణ ఆదినారాయణ ,మల్లేశ్వర, కులాయప్ప, ఒన్నూరప్ప ,నారాయణ ,ఆంజనేయులు, రిటైర్డ్ వెల్ఫేర్ నాయకులు జి ఎన్ స్వామి, సూరీడు తదితరులు పాల్గొన్నారు.

పెంచిన పెట్రోల్,డీజిల్,గ్యాస్ ధరలు తగ్గించాలి
- సి.పి.యం డిమాండ్

నెల్లూరు / గూడూరు (మనసులో మాట) మే 16: కేంద్ర ప్రభుత్వం పెంచిన పెట్రోల్, డీజిల్,గ్యాస్, ధరలు తగ్గించాలని, జిల్లా కమిటి ఇచ్చిన పిలుపు మేరకు శనివారం రోజు సి.పి.యం సి.ఐ.టి.యు ప్రజా సంఘాల నాయకులు,ఆటో కార్మికుల, ఆధ్వర్యంలో గూడూరు పాత బస్టాండ్ వద్ద ఆటోలను మోకులతో లాగుతూ నిరసన ప్రదర్శన చేయడం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కేరళ,తమిళనాడు,బెంగాల్ రాష్ట్రాలలో ఎన్నికలు అయిన వెంటనే పెట్రోల్,డీజిల్,గ్యాస్ ధరలు పెంచారని ఇప్పటికే అనేకసార్లు పెట్రోల్,డీజిల్,గ్యాస్ పెరిగిన ధరలు కారణంగా మొత్తం రావాణా రంగం సంక్షోభం లో కొట్టుమిట్టాడుతున్న సమయంలో కేంద్ర ప్రభుత్వం తాజాగా లీటర్ డీజిల్ పై 3 రూపాయలు పెంచడం వలన రావాణా రంగం డ్రైవర్ల ఉపాధి,రైతులు,చిరు వ్యాపారాలు పై తీవ్ర ప్రభావం పడడంతో పాటు ప్రజల పైన మరింత భారం పడిలి అన్ని రకాల నిత్యవసర సరుకులు ధాన్యం,పప్పులు,ఉప్పులు రావాణా చార్జీలు పెరగడం ప్రజలపై విపరీతమైన భారాలు పడతాయని అన్నారు. పెంచిన పెట్రోల్,డీజిల్,గ్యాస్ ధరలు తగ్గించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గూడూరు సి.పి.యం శాఖ కార్యదర్శి జోగి. శివకుమార్,సి.ఐ.టి.యు ప్రధాన కార్యదర్శి బి.వి.రమణయ్య,భవన నిర్మాణ సంఘ నాయకులు పుట్టా శంకరయ్య, గండికోట మధు, కె.వి.పి.యస్ అధ్యక్ష, కార్యదర్శులు అడపాల ప్రసాద్, ఏంబేటిచంద్రయ్య, నరసింహులు, సంతానం, ఆటో సంఘ నాయకులు భాస్కర్ రెడ్డి,దేవిడ్,మురళి,తదితరులు పాల్గొన్నారు.

గమనం పుస్తకావిష్కరణ
- కావలి పట్టణ జనవిజ్ఞాన వేదిక

నెల్లూరు జిల్లా బ్యూరో (మనసులో మాట) మే 16: స్థానిక రవి నర్సింగ్ హోమ్ వేదికగా కావలి పట్టణ జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో అధ్యక్షులు తోట. వెంకటేశ్వర్లు అధ్యక్షతన ప్రముఖ రచయిత ఉన్నం. వెంకటేశ్వర్లు రచించిన 'గమనం' పుస్తకాన్ని కావలి పట్టణ ప్రముఖ వైద్యులు మరియు కావలి పట్టణ జన విజ్ఞాన వేదిక గౌరవాధ్యక్షులు డాక్టర్ బెజవాడ. రవికుమార్ చేతుల మీదుగా అత్యంత ఉత్సాహబరితంగా ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అతిథిగా విచ్చేసిన డైట్ లెక్చరర్ ఎం. పద్మజ గమనం పుస్తకం పై విశ్లేషణాత్మక సమీక్ష చేశారు. ఈ పుస్తకంలోని ప్రతి అంశం మానవ జీవన గమనాన్ని, విలువలను ప్రతిబింబించేలా ఉందని, సామాన్యులకు లోతైన భావాలను సాహిత్య రూపంలో రచయిత అందించారని, సాహిత్యం అంటే కేవలం అక్షరాల కూర్పు కాదని, అది ఒక తరాన్ని నడిపించే చైతన్యమని, గమనం పుస్తకము అటువంటి సామాజిక చైతన్యాన్ని కలిగిస్తుందని ఆకాంక్షించారు. అనంతరం జన విజ్ఞాన వేదిక గౌరవాధ్యక్షులు, అధ్యక్షులు డాక్టర్ బెజవాడ రవికుమార్, తోట వెంకటేశ్వర్లు ఇరువురు మాట్లాడుతూ శాస్త్రీయ దృక్పథం పెంపొందించడంలోను, సామాజిక హితం కోరే సాహిత్యాన్ని ప్రోత్సహించడంలోనూ, జనవిజ్ఞాన వేదిక ఎప్పుడూ ముందుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కావలి పట్టణ జన విజ్ఞాన వేదిక గౌరవాధ్యక్షులు డాక్టర్ బెజవాడ.రవికుమార్,గౌరవ అతిథి డైట్ లెక్చరర్ ఎం. పద్మజ, కావలి రెడ్ క్రాస్ సొసైటీ ఛైర్మన్ డాకారపు. రవి ప్రకాష్, అధ్యక్షులు తోట. వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి గాదిరెడ్డి. హరినాథ్, జనవిజ్ఞాన వేదిక జిల్లా కార్యవర్గ సభ్యురాలు జి . కళ్యాణి, ఉపాధ్యక్షులు కందికట్టు. నారాయణ, కె. హరినారపరెడ్డి, శ్రీకర్ల. వెంకయ్య, సి. కల్లయ్య, కార్యదర్శులు గాదిరెడ్డి. మురళీకృష్ణ, మండవ. వెంకట రమణయ్య, మొగిలిశెట్టి. జమున, కార్యవర్గ సభ్యులు ఎం. మాలకొండారెడ్డి, ఆళ్ళ. కోటేశ్వరరావు, ఎస్ కె . జమీర్, ఏం. వి ఎస్ . ప్రసాద్, జె వి వి శ్రేయోభిలాషులు టి . మాల్యాద్రి, బి. రజిని, కె. రమేష్ తదితరులు పాల్గొన్నారు.

అక్రమ మైనింగ్ తో నిండు ప్రాణాలు బలిగొంటున్నారు

కందలపాడులో తవ్వి తరలిస్తున్న గ్రావెల్ క్వారీకి అనుమతుల కాల పరిమితి అయిపోయిందని కాకాణి ముందు స్వయంగా ఒప్పుకున్న మైనింగ్ శాఖ డిప్యూటీ డైరెక్టర్

- మైనింగ్ అనుమతులు లేకుండా ఏఎంఆర్ సంస్థ అక్రమ రాయల్టీ వసూళ్లపై ఆగ్రహం వ్యక్తం చేసిన కాకాణి

వెంకటాచలం (మనసులో మాట) మే 16: అక్రమ మైనింగ్ తో నిండు ప్రాణాలు పలుకుకుంటున్నారని మాజీ మంత్రివర్యులు, ఉమ్మడి నెల్లూరు జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు "డా" కాకాణి గోవర్ధన్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. నెల్లూరు జిల్లా,సర్వేపల్లి నియోజకవర్గంలో జరుగుతున్న అక్రమ గ్రావెల్, అక్రమ ఇసుక , అక్రమ మట్టి తవ్వకాలను అరికట్టి, అక్రమాలకు పాల్పడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని ఆయా గ్రామాల స్థానిక ప్రజలతో కలిసి శనివారం నెల్లూరు నగరంలోని అయ్యప్ప గుడి ప్రాంతంలో ఉన్న జిల్లా మైనింగ్ శాఖ కార్యాలయంలో మైనింగ్ అధికారి డిప్యూటీ డైరెక్టర్ ని కలిసి వినతి పత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అక్రమ మైనింగ్‌కు సంబంధించిన అన్ని వివరాలను, ఆధారాలతో సహా జిల్లా మైనింగ్ శాఖ అధికారి (డీడీ) కి అందజేసి, తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశామని తెలిపారు. గత నెల రోజు క్రితం నేను కందలపాడు గ్రామానికి వెళ్ళినప్పుడు అక్కడ మైనింగ్ మాఫియా దోపిడీ నన్ను తీవ్రంగా కలచివేసిందన్నారు.తరతరాలుగా వరి పండించుకుంటూ, నిమ్మ తోటలు , చిన్న చిన్న కూరగాయల పంటలు వేసుకుని జీవనం సాగిస్తున్న పేద రైతుల భూముల్లో ఇష్టారాజ్యంగా గ్రావెల్ దోపిడీకి జరుగుతుందన్నారు.సోమిరెడ్డి గ్రావెల్ ముఠా కందలపాడు రైతుల జీవనాధారాన్ని దెబ్బతీస్తుందన్నారు. కందలపాడు అక్రమ గ్రావెల్ తరలింపుపై మైనింగ్ అధికారులను నిలదీస్తే, దానికి సంబంధించిన ఆపరేషన్స్ అనుమతి (కన్సెంట్) 30 ఏప్రిల్ 2026 తో ముగిసిపోయిందని అధికారులు అంగీకరించారని తెలిపారు. కందలపాడుకు ఇచ్చిన మైనింగ్ అనుమతుల గడువు గత నెల తోనే ముగిసిపోయినా మైనింగ్ ను ఎందుకు సాగిస్తున్నారన్నారు .కందలపాడు లో జరుగుతున్న అక్రమ మైనింగ్ ను నిలుపుదల చేసి మైనింగ్ మాఫియా పై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలన్నారు.కందలపాడు గ్రామంలో ఇప్పుడు తవ్వి తరలిస్తున్న, గ్రావెల్ మైనింగ్ నిబంధనలకు విరుద్ధంగా జరుగుతోందన్నారు.అక్రమ మైనింగ్ ను గ్రామస్తులు అడ్డుకోవాలని, గ్రామస్తులకు సూచించా, అవసరమైతే నేను వెళ్లి గ్రామస్తులకు అండగా నిలుస్తామన్నారు.

అక్రమ గ్రావెల్ పై మైనింగ్ శాఖ అధికారులను అడిగితే, వాళ్లు సమాధానం చెప్పలేక నీళ్లు నమ్ములుతున్నారు అక్రమ మైనింగ్‌ను అడ్డుకోవడానికి ప్రయత్నిస్తున్న గ్రామస్తులను పోలీసులు అక్రమ కేసులు పెట్టి, భయభ్రాంతులకు గురిచేస్తున్నారన్నారు. పోలీస్ అధికారుల వైఖరిపై గ్రామస్తులు తీవ్ర ఆగ్రహంతో ఉన్నారని తెలిపారు. కందలపాడులో పేదల పొట్టకొట్టి చేస్తున్న ఈ అక్రమ మైనింగ్‌లో సోమిరెడ్డికి 40% వాటా ఉందా? లేదా? సమాధానం చెప్పగలడా

కందలపాడు మైనింగ్ ద్వారా సోమిరెడ్డి నెలకు రూ. 15 నుండి 20 లక్షల వరకు వసూళ్లకు పాల్పడుతున్న మాట వాస్తవం కాదా అని సోమిరెడ్డిని అడుగుతున్నా న న్నారు.

సోమిరెడ్డి చేస్తున్న అనేక అవినీతి పనులపై ప్రమాణం చేయమని అడిగా చేయలేదు ,ఈ కందల పాడు అంశంపై ప్రమాణం చేయడానికి సోమిరెడ్డి సిద్ధమా అని సవాల్ విసురుతున్నానన్నారు.కందలపాడు పరిసర ప్రాంతాల్లోని పరిస్థితులు చూస్తే నాకు అత్యంత హృదయవిదారకంగా అనిపించిందన్నారు.

ఎంతటి కఠిన హృదయులైనా సరే,కందలపాడు బాధితుల పరిస్థితి చూస్తే కన్నీళ్లు ఆగవు అన్నారు.తరతరాలుగా కందలపాడు భూములను నమ్ముకుని జీవిస్తున్న పేదల కడుపులు కొడుతూ, వాళ్ళ నోట్లో మట్టి కొడుతూ అక్రమ మైనింగ్‌కు పాల్పడుతున్నారనీ తెలిపారు.

నిబంధనలతో కానీ, క్వారీ అనుమతులతో కానీ సంబంధం లేకుండా ఏఎంఆర్ సంస్థ ఇష్టారాజ్యంగా నేరుగా రాయల్టీ వసూలు చేస్తోందన్నారు .చంద్రబాబు నాయుడు, నారా లోకేష్‌లకు నెలవారీ ముడుపులు చెల్లించడానికే ఏఎంఆర్ సంస్థ దోపిడీకి పాల్పడుతున్నారన్నారు.పేదవాడు తన పొలానికి ఒక ట్రిప్పు మట్టి తోలుకోవాలన్నా లేదా ఇళ్ల నిర్మాణానికి లెవలింగ్ చేసుకోవాలన్నా కూడా ఏఎంఆర్ సంస్థ అక్రమంగా రాయల్టీ వసూలు చేస్తూ సామాన్యులను పీడిస్తోందన్నారు.

మైనింగ్ అనుమతులు లేకుండా ఎక్కడ పడితే అక్కడ ఇష్టారాజ్యంగా తవ్వకాలు జరపడం వల్ల తాటి చెట్టు లోతు గుంతల్లో పడి జంతువులు, మనుషులు, ప్రాణాలు కోల్పోతున్నారన్నారు. నిబంధనల ప్రకారం కేవలం అనుమతి ఉన్న చోట మాత్రమే రాయల్టీ వసూలు చేయాల్సిన ఏఎంఆర్ సంస్థ, జిల్లాలో ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తోంది

ఏఎంఆర్ ప్రైవేట్ సంస్థ ప్రతినిధులు తమ వాహనాలకు 'పోలీస్' స్టిక్కర్లు వేసుకుని రోడ్లపై తిరుగుతున్నారన్నారు. మైనింగ్ లేదా పోలీస్ అధికారులకు ఉండాల్సిన అధికారాలను ఏఎంఆర్ ప్రతినిధులు చేతుల్లోకి తీసుకుని, వాహనాలను అడ్డగించి బలవంతంగా పోలీస్ స్టేషన్ లకు తరలిస్తున్నారనీ తెలిపారు.

జిల్లాలో విచ్చలవిడిగా అక్రమాలు చేస్తున్న ఏఎంఆర్ సంస్థ పై క్రిమినల్ కేసులు నమోదు చేయాలన్నారు. జిల్లాలో అనంతసాగరం, బుచ్చి, సంగం, తెలుగురాయపురం, రాజుపాలెం ఇసుక రీచ్ ల దగ్గర నుండి, సర్వేపల్లి నియోజకవర్గంలోని విరువూరు, సూరాయపాలెం ఇసుక రీచ్ ల వరకు అక్రమాలకు పాల్పడుతున్నారన్నారు.

విరువూరు ఇసుక రీచ్ లో సంగం పెట్రోల్ బంకుకు సంబంధించిన ఫోన్ పే క్యూఆర్ కోడ్ ని పెట్టి అక్రమ వసూళ్లకు పాల్పడ్డారు, వాటికి సంబంధించిన అన్ని ఆధారాలు మీడియా ముందు చూపించామన్నారు.

సహజ సంపదను పట్టపగలే దొంగలు దోచుకుపోతుంటే అధికారులు కళ్ళు మూసుకుని వ్యవహరిస్తున్నారు

సూరాయపాలెం ఇసుక రీచ్ లో క్వారీ నిర్వాహకుల నిర్వాకం వల్ల ఇసుక గుంటలో పడి ఒక ఎస్టీ వర్గానికి చెందిన వ్యక్తి చనిపోతే, పోలీసులు దాన్ని కేవలం 'ప్రమాదవశాత్తు జరిగిన మరణం'గా కేసు నమోదు చేసి చేతులు దులుపుకున్నారు అదే ఇసుక రీచ్ లో గోదావరి జిల్లాకు చెందిన ఒక కూలీ కూడా బలయ్యాడు,ఆ రెండు కుటుంబాలు నేడు వీధిన పడ్డాయి,ఈ ఘటనలపై పోలీసులు మసిపూసి మారేడుకాయ చేశారన్నారు.

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే వీటిపై సమగ్ర విచారణ జరిపించి దోషులను కఠినంగా శిక్షిస్తామని తెలిపారు.

జిల్లాలో ఇష్టారాజ్యంగా కాలువలు, చెరువులు , వాగులలో ,ఇసుక, మట్టి, గ్రావెల్, తవ్వేస్తూ, ఇప్పుడు కొత్తగా ఏపీ జెన్కో నుండి బూడిదను కూడా అక్రమంగా తరలిస్తున్నారన్నారు . కూటమి నాయకులు నెలకు కోట్ల రూపాయలు సంపాదిస్తూ, పేద ప్రజల భూములను లాక్కుని అక్రమంగా గ్రావెల్, ఇసుక, మట్టి తవ్వేస్తున్నారనీ తెలిపారు. గూగుల్ మ్యాప్స్ ఆధారంగా ఏ రోజు ఎక్కడెక్కడ, ఎంతెంత మేర అక్రమ మైనింగ్ జరిగిందో అన్ని వివరాలను సేకరిస్తున్నామని తెలిపారు. కందలపాడు గ్రామంలో సాగుతున్న అక్రమ మైనింగ్‌పై వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాజీలేని పోరాటం చేస్తుంది, పేదలకు ఎప్పుడూ అండగా నిలుస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట జిల్లా వైఎస్ఆర్సిపి ఉపాధ్యక్షుడు మందల వెంకట శేషయ్య సర్వేపల్లి నియోజకవర్గం లోని ఐదు మండలాల వైయస్సార్సీపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

వింజమూరులో ఆర్డబ్ల్యూఎస్ శాఖతో సమీక్షా సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే కాకర్ల..!

నీటి ఎద్దడి ప్రాంతాలను ముందుగానే గుర్తించాలి..!

వేసవి నీటి సమస్యలపై అప్రమత్తంగా ఉండాలి : ఎమ్మెల్యే కాకర్ల సురేష్..!

నెల్లూరు జిల్లా బ్యూరో (మనసులో మాట)మే 16.. నెల్లూరు జిల్లా వింజమూరులోని తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యాలయంలో ఆర్డబ్ల్యూఎస్ (గ్రామీణ నీటి సరఫరా శాఖ) అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాకర్ల సురేష్ మాట్లాడుతూ, ప్రస్తుత వేసవి తీవ్రతను మరియు మారుతున్న వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ప్రజలకు తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు అప్రమత్తంగా పనిచేయాలని సూచించారు. ముఖ్యంగా నీటి ఎద్దడి ఏర్పడే అవకాశమున్న గ్రామాలు, కాలనీలు మరియు దూర ప్రాంతాలను ముందుగానే గుర్తించి తక్షణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రజలకు నిరంతరాయంగా స్వచ్ఛమైన తాగునీరు అందించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్న ఆయన, అవసరమైన చోట్ల ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా, బోర్లు మరమ్మతులు, పైప్‌లైన్ లీకేజీల నివారణ వంటి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ఎక్కడైనా నీటి సమస్యలపై ప్రజల నుండి ఫిర్యాదులు వచ్చిన వెంటనే స్పందించి సమస్యలను పరిష్కరించాలని తెలిపారు.

గ్రామీణ ప్రాంత ప్రజలు ఎటువంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా సమన్వయంతో పనిచేసి ముందస్తు ప్రణాళికలతో నీటి కొరతను నివారించాలని ఎమ్మెల్యే అధికారులను ఆదేశించారు.

ఈ సమావేశంలో ఆర్డబ్ల్యూఎస్ శాఖ ఎస్ఈ, డీఈలు, ఏఈలు, ఇతర శాఖాధికారులు, పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

ఆన్‌లైన్ ఫార్మసీలకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా మెడికల్ షాపుల బంద్

శ్రీకాళహస్తి మే 16 (మనసులో మాట).. ఆన్‌లైన్ ఫార్మసీల ద్వారా డాక్టర్ ప్రిస్క్రిప్షన్ లేకుండానే మందుల విక్రయం జరుగుతోందని, దీనివల్ల దేశవ్యాప్తంగా లక్షలాది మెడికల్ షాపుల జీవనాధారం దెబ్బతింటోందని శ్రీకాళహస్తి మెడికల్ అసోసియేషన్ సభ్యులు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మేరకు శుక్రవారం శ్రీకాళహస్తి ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, ఆల్ ఇండియా ఆర్గనైజేషన్ ఆఫ్ కెమిస్ట్స్ అండ్ డ్రగ్గిస్ట్స్ ఆధ్వర్యంలో ఈ నెల 19వ తేదీ రాత్రి 12 గంటల నుంచి 20వ తేదీ రాత్రి 12 గంటల వరకు దేశవ్యాప్తంగా మెడికల్ షాపులు బంద్ చేసి సమ్మె చేపడుతున్నట్లు ప్రకటించారు. ఆన్‌లైన్ ద్వారా మత్తు పదార్థాలు కూడా ప్రిస్క్రిప్షన్ లేకుండా విక్రయించే అవకాశాలు ఉన్నాయని, ఇటువంటి సేవలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అత్యవసర మందుల కోసం శ్రీకాళహస్తిలో మధుసూదన్‌రావు (99852 51463), గోపాల్ (7893266266)లను సంప్రదించాలని సూచించారు. ఈ సమావేశంలో ఏపీ కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్స్ అసోసియేషన్ ఆర్గనైజింగ్ సెక్రటరీ రామ్‌గుప్తా, జిల్లా ప్రధాన కార్యదర్శి కొండేటి గోపాల్, నంద పాల్గొన్నారు.

48 ఏళ్ల సాగు అందరిదీ.. పోర్టు పరిహారం మరొకరిదా?

వాకాడు తహసిల్దార్ కార్యాలయాన్ని ఆశ్రయించిన 17 కుటుంబాలు!

నెల్లూరు జిల్లా బ్యూరో (మనసులో మాట) మే 16: ఉమ్మడి నెల్లూరు జిల్లా వాకాడు మండలంలో సుదీర్ఘ కాలంగా సాగు చేసుకుంటున్న భూమికి సంబంధించిన పరిహారం వివాదం తీవ్ర కలకలం రేపుతోంది. దాదాపు అర శతాబ్ద కాలంగా అందరూ కలిసికట్టుగా సాగు చేసుకున్న భూమి, నేడు పోర్టు ఏర్పాటు రూపంలో కాసుల వర్షం కురిపించే సరికి కొందరి స్వార్థానికి వేదికగా మారింది. నాడు కష్టాన్ని పంచుకున్న 17 కుటుంబాలను కాదని, కేవలం ఐదుగురి వారసులకే పరిహారం దక్కేలా ప్రభుత్వ నోటిఫికేషన్ రావడం స్థానికంగా తీవ్ర దుమారం రేపుతోంది. తమకు జరుగుతున్న అన్యాయంపై న్యాయపోరాటానికి దిగిన బాధితులు శనివారం వాకాడు తహసిల్దార్ కార్యాలయాన్ని ఆశ్రయించారు.

కష్టం అందరిదీ.. పట్టాలు ఐదుగురివే: ఆ 25 ఎకరాల వెనుక ఉన్న చరిత్ర!

ఈ వివాదానికి సంబంధించిన పూర్వాపరాల్లోకి వెళితే.. పామంజి గ్రామానికి చెందిన 17 పేద కుటుంబాల జీవనోపాధి కోసం 1978వ సంవత్సరంలో ప్రభుత్వం సర్వే నంబర్లు 117 (14.08 సెంట్లు), 120 (10.76 సెంట్లు) లలో సుమారు 25 ఎకరాల డీకేటీ భూమిని మంజూరు చేసింది. ఆ రోజుల్లో ఉన్న సాంకేతిక కారణాల వల్ల లేదా పెద్దల మాటపై ఉన్న నమ్మకంతో గ్రామానికి చెందిన ఐదుగురు పెద్దల పేర్ల మీద మాత్రమే పట్టాలు నమోదయ్యాయి.

అయితే ఆ భూమిని ప్రభుత్వ సంకెళ్ల నుంచి విడిపించి సాగులోకి తెచ్చుకోవడం కోసం నాడు 17 కుటుంబాల వారు తమకున్న గొర్రెలను, ఇతర జీవాలను అమ్ముకుని మరీ డబ్బులు పూడ్చి శిస్తు చెల్లించారు. అప్పటి నుంచి మొన్నటి వరకు ఆ పొలంలో పండిన ప్రతి గింజను, వచ్చిన ప్రతి పైసాను ఆ 17 కుటుంబాలు సమానంగా పంచుకుంటూ కలిసికట్టుగా జీవనం సాగించాయి. ఈ సుదీర్ఘ చరిత్రకు, తమ కష్టానికి చుట్టుపక్కల గ్రామాల పెద్దలే సాక్ష్యమని బాధితులు కన్నీటి పర్యంతమవుతున్నారు.

పోర్టు రాకతో మారిన రాతలు.. పెరిగిన వ్యామోహం

కాలక్రమేణా నాడు పట్టాలు పొందిన ఐదుగురు పెద్దలు మరణించినప్పటికీ, వారి పిల్లలు, మిగిలిన 12 కుటుంబాల వారు కలిసిమెలిసే సాగు చేసుకున్నారు. కానీ, ఇటీవల ఈ ప్రాంతంలో నౌకాశ్రయం (పోర్టు) ఏర్పాటు కానుండటంతో కథ అడ్డం తిరిగింది. ప్రభుత్వం ఈ 25 ఎకరాల భూమిని సేకరించి భారీగా పరిహారం ప్రకటించడంతో, చనిపోయిన ఆ ఐదుగురు పట్టాదారుల వారసుల్లో ఆశలు, వ్యామోహం పెరిగాయి. పట్టాలు అధికారికంగా తమ తాతలు, తండ్రుల పేర్ల మీద ఉన్నాయనే నెపంతో, పరిహారం మొత్తం తమకే దక్కాలని వారు మొండికేయడం మొదలుపెట్టారు. దీనికి తోడు ఇటీవల విడుదలైన ప్రభుత్వ పోర్టు నోటిఫికేషన్‌లో 48 ఏళ్లుగా భూమిని నమ్ముకున్న మిగిలిన 12 కుటుంబాల పేర్లు మాయమై, కేవలం ఆ ఐదుగురి వారసుల పేర్లే రావడంతో బాధితులు తీవ్ర దిగ్భ్రాంతికి లోనయ్యారు. తమను నట్టేట ముంచేందుకు కుట్ర జరుగుతోందని వారు ఆరోపిస్తున్నారు.

అధికారుల గుమ్మం తొక్కిన బాధితులు.. న్యాయం జరిగే వరకు పోరాటం!

తమ నోటికాడి కూడును లాక్కునేందుకు ప్రయత్నిస్తున్నారంటూ ఆవేదన వ్యక్తం చేస్తూ 17 కుటుంబాల బాధితులు శనివారం వాకాడు తహసిల్దార్ కార్యాలయానికి తరలివచ్చారు. డిప్యూటీ తహసిల్దార్ (డీటీ) సయ్యద్ రఫీని కలిసి తమకు జరిగిన అన్యాయాన్ని, భూమితో ఉన్న బంధాన్ని వివరిస్తూ వినతిపత్రం సమర్పించారు. బాధితుల గోడును ఆలకించిన డిప్యూటీ తహసిల్దార్ సానుకూలంగా స్పందించారు. ఈ వివాదంపై పూర్తి స్థాయిలో, పారదర్శకంగా విచారణ జరిపి అర్హులైన అందరికీ న్యాయం జరిగేలా చూస్తామని హామీ ఇచ్చారు.

అయితే ఈ సమస్యపై ఇక్కడితో ఆగే ప్రసక్తే లేదని గ్రామస్థులు స్పష్టం చేస్తున్నారు. స్థానికంగా న్యాయం జరగకపోతే ఉన్నతాధికారులను, ఆర్‌డీఓ కార్యాలయాన్ని కూడా ఆశ్రయించి తమ హక్కుల కోసం ఎంతటి పోరాటానికైనా సిద్ధమని వారు తేల్చి చెప్పారు. 48 ఏళ్ల నాటి నిజాలను, క్షేత్రస్థాయి పరిస్థితులను విచారించి, 17 కుటుంబాలకు సమానంగా పరిహారం అందేలా చూడాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు.

పుట్టపర్తి లో యుద్ధ విమాన కర్మాగారం ఏర్పడటం రాయలసీమ ప్రజలకు వరంగా మారింది

రాష్ట్ర బీసీ మహిళ అధ్యక్షురాలు సంకారపు జయ శ్రీ

ధర్మవరం మే 16 (మనసులో మాట) పుట్టపర్తి లో యుద్ధ విమాన కర్మాగారం ఏర్పడటం రాయలసీమ ప్రజలకు ఒక వరం లాగా మారిందని రాష్ట్ర బీసీ మహిళా సంఘం అధ్యక్షురాలు సంకారపు జయ శ్రీ తెలిపారు. ఈ సందర్భంగా వారు మే 15వ తేదీన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, కేంద్ర రక్షణ మంత్రి రాజ్నాథ్ సింగ్ ను గౌరవంగా కలిశారు. ఈ సందర్భంగా స్వయంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సంకారపు జయశ్రేణి కేంద్ర రక్షణ మంత్రి కు పరిచయం చేశారు. అనంతరం రాష్ట్ర సమస్యలు గూర్చి వారికి వివరించారు. తదుపరి సంకారపు జయశ్రీ మాట్లాడుతూ రక్షణ శాఖ మంత్రి ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు ను కలవడం ఎంతో సంతోషాన్నిచ్చిందని తెలిపారు. పుట్టపర్తి లో 450 ఎకరాలకు పైగా యుద్ధ విమానాల పార్క్ను మన రాయలసీమలోని పుట్టపర్తిలో ప్రారంభించినందుకు వారికి కృతజ్ఞతలను తెలియజేశారు. అంతేకాకుండా రాయలసీమ ప్రజలకు ముఖ్యంగా పుట్టపర్తి ప్రజలకు ఉద్యోగ అవకాశాలు ఉంటాయని తెలిపారు. తదుపరి మున్ముందు పుట్టపర్తి అభివృద్ధి బాటలో జిల్లాకే కీలకంగా మారిందని తెలిపారు. పుట్టపర్తి లో ఇటువంటి యుద్ధ విమాన కర్మాగారం ఏర్పడటం గొప్ప గర్వంగా సంతోషంగా ఉందని తెలిపారు. ఎన్డీఏ ప్రభుత్వం ద్వారా ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించుట గర్వించదగ్గ అంశము అని తెలుపుతూ కేంద్రమంత్రికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు ప్రత్యేకంగా కృతజ్ఞతలను తెలియజేసినట్లు వారు తెలిపారు.

చెన్నూరు లో డెంగుపైర్యాలీ

చెన్నూరు, మే,16, చెన్నూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో జాతీయ డెంగు దినోత్సవం సందర్భంగా శనివారం ర్యాలీకార్యక్రమం జరిగినది . కార్యక్రమంలో ఎం పిడిఓకిరణ్ మోహన్ సార్ డాక్టర్ వినయ్ కుమార్ రెడ్డి ఎం ఇఓగంగిరెడ్డి రాజశేఖర్ మురళీధర్ సుబ్బరామయ్య ముని రెడ్డి వెంకటసుబ్బయ్య నరసయ్య ప్రసాదు వెంకట్ రెడ్డి పాల్గొనడం జరిగింది. ఎంపీడీవో కిరణ్ మోహన్ సార్ మాట్లాడుతూ డెంగ్యూ నివారణ అందరి బాధ్యత సమాజ భాగస్వామ్యతో డెంగు నివారణ వ పరిశుభ్రంగా ఉంచుకోవాలి వ్యక్తిగత పరిశుభ్రత మరియు పరిసరాలుపరిశుభ్రతఅ ఉంచుకోవాలి అందరూ ఆరోగ్యంగా ఉండాలి దోమల నివారణకు దోమతెరలు వాడాలి అని తెలియజేశారు ఈ కార్యక్రమంలో హెల్త్ సిబ్బంది అందరూ పాల్గొన్నారు

ఐఐటి తిరుపతి సమక్షంలో ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్ యువ సంఘం-6 కార్యక్రమం ప్రారంభం

ఏర్పేడు, మే 16 (మనసులో మాట) : కేంద్ర ప్రభుత్వం ద్వారా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 6 రోజుల పాటు ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్ యువ సంఘం-6 కార్యక్రమాన్ని నిర్వహించనున్నామని, ఈ కార్యక్రమాన్ని తిరుపతి ఐఐటి కళాశాల ఆధ్వర్యంలో చేపట్టడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్ పేర్కొన్నారు. శనివారం ఏర్పేడులోని తిరుపతి ఐఐటి కళాశాలలో ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్ యువ సంఘం-6 కార్యక్రమాన్ని కళాశాల డైరెక్టర్ డా.ఏ. సత్యనారాయణతో కలసి జిల్లా కలెక్టర్ లాంఛనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులకు సంపూర్ణ అనుభవం ఇవ్వాలనే ఉద్దేశ్యంతో ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్ లో భాగంగా యువ సంఘం ఆరు రోజుల కార్యక్రమాన్ని తిరుపతి ఐఐటీ ఆధ్వర్యం లో ప్రారంభించుకున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మహారాష్ట్రకు చెందిన సుమారు యాభై మంది గ్రాడ్యూయేట్, పోస్ట్ గ్రాడ్యూయేట్ విద్యార్థులు పాల్గొంటున్నారన్నారు. కార్యక్రమంలో భాగంగా వారం రోజుల పాటు తిరుపతి జిల్లాలోని వివిధ విశేష ప్రాచుర్యం కలిగిన ప్రదేశాలైన తిరుమల వేంకటేశ్వరస్వామి ఆలయం, శ్రీకాళహస్తి దేవాలయాలతో పాటు శ్రీ సిటీ

పారిశ్రామిక కేంద్రం, శ్రీహరికోట రాకెట్ ప్రయోగ కేంద్రం, తిరుపతి ఎస్వి, మహిళా విశ్వవిద్యాలయాలను సందర్శిస్తారన్నారు. విశ్వవిద్యాలయాల సందర్శనలో భాగంగా ఇక్కడి అభివృద్ధి, విద్యా వ్యవస్థ, సంస్కృతి మొదలగు విషయాల పై పరస్పర అవగాహన పెంచుకునే అవకాశం కలుగుతుందన్నారు. వీటితో పాటు అదనంగా రెండు రోజులు అమరావతికి తీసుకువెళ్ళి రాజధాని ప్రాంతంలోని అభివృద్ధి పనులు, విశ్వవిద్యాలయాలు, ప్రభుత్వ నిర్మాణాలు ఎలా ఉన్నాయో కూడా వీరికి చూపించబడుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వం నిధులు సమకూరుస్తూ ప్రతి ఏడూ నిర్వహిస్తున్న నేపథ్యంలో ఈ సంవత్సరం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అందులోనూ తిరుపతి ఐఐటి ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించుకోవడం మంచి అవకాశంగా భావిస్తున్నామన్నారు. ఐఐటి తిరుపతి డైరెక్టర్ మాట్లాడుతూ రెండు సంవత్సరాల క్రితం తిరుపతి ఐఐటి ఆధ్వర్యంలో యూత్ ఇంటిగ్రేషన్ ప్రోగ్రామ్ నిర్వహించడం జరిగిందని, ఆ సమయంలో ఐఐటి అరుణాచల్ ప్రదేశ్ నుండి విద్యార్థులతో ఈ కార్యమర్మ్యం నిర్వహించడం జరిగిందని, ప్రస్తుతం నిర్వహిస్తున్న ఈ కార్యక్రమం మహారాష్ట్ర నుండి వచ్చిన సుమారు 50 మంది విద్యార్థులతో నిర్వహించడం జరుగుతుందన్నారు. భవిష్యత్తులో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి సుమారు 50 మంది విద్యార్థులను ఎంపిక చేసి జూన్ మొదటి వారంలో మహారాష్ట్ర తీసుకువెళ్ళడం జరుగుతుందన్నారు. దేశం నలుమూలల విద్యా వ్యవస్థ, సంస్కృతి, పరిశ్రమలు, అభివృద్ధి తదితర అంశాల పై సమగ్ర అవగాహన కల్పించడమే ధ్యేయంగా భారత ప్రధాని నరేంద్ర మోడి ఈ కార్యక్రమాన్ని రూపొందించారన్నారు. ఇందులో భాగంగా విద్యార్థులకు తిరుపతి పరిసర ప్రాంతాల్లోని ఆధ్యాత్మిక, పారిశ్రామిక, విద్యా కేంద్రాలు చూపించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఐఐటి విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.